



దుకాణాలు పరిశీలిస్తున్న ఎస్పీ కిశోర్

1న పింఛన్ల పంపిణీ

ఏలూరుసిటీ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ నవంబరు 1న ఉదయం 6 గంటల నుంచి పంపిణీ ప్రారంభిస్తామని డీఆర్‌డీఏ పీడీ ఆర్ విజయరాజు మంగళవారం తెలిపారు. ఏదైనా కారణంతో ఆరోజు పింఛన్ తీసుకోని వారికి నవంబరు 2న పంపిణీ చేస్తామన్నారు. జిల్లాలో 2,63,768 మంది పింఛన్‌దారులకు రూ.112.74 కోట్లు పంపిణీ చేయాలి ఉందన్నారు. ఒకేరోజు నూరు శాతం పంపిణీకి అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు. పింఛన్ పంపిణీ సిబ్బంది 5,232 మంది తప్పకుండా ఆ రోజు ఉదయం 6 గంటలకు పంపిణీ ప్రారంభించాల న్నారు. మొదటి నాలుగు గంటల్లోపు పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఎక్కడైనా ఏ ఒక్క పొరపాటు జరగకుండా పింఛన్‌లు పంపిణీ జరగాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు, మున్సిపల్ కమిషనర్‌లకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు.

డీఆర్వో బదిలీ

కలెక్టర్, అధికారుల ఆత్మీయ వీడ్కోలు

ఏలూరుసిటీ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛమైన ఆలోచన, విషయంపై అవగాహనతో సహోద్యోగులతో కలిసి డీఆర్వో డి.పుష్పమణి సమర్థవంతంగా విధులు నిర్వహించారని కలెక్టర్ కె వెట్రిసెల్వి అన్నారు. బదిలీపై వెళుతున్న డీఆర్వో పుష్పమణిని మంగళవారం కలెక్టర్ వెట్రిసెల్వి సత్కరించారు. జిల్లాలోని అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు పలికారు. ప్రస్తుత డీఆర్వో వి.విశ్వేశ్వరరావు, ఆర్డీవోలు, డిప్యూటి కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

ఆక్వా వర్సిటీలో రెండో విడత కౌన్సెలింగ్ పూర్తి 9





గ్యాస్ ఉచితం

దీపావళికి మొదటి సిలిండర్ పంపిణీ

- మొదటి రోజు జిల్లాలో 5వేల బుకింగ్స్
- 48 గంటల్లో బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ
- లబ్ధిదారులకు మెసేజ్

ఏలూరు సిటీ, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం దీపావళికి ఉచిత గ్యాస్ అందించనుంది. దీపం, ఉజ్వల, సీఎస్ఆర్ గ్యాస్ కనెక్షన్లతో పాటు అర్హత ఉన్న ప్రతి తెల్లకార్డుదారుకు ఉచిత గ్యాస్ అందించేవిధంగా మార్గదర్శకాలు విడుదల చేశారు. మంగళవారం గ్యాస్ బుకింగ్ ప్రారంభం కాగా దీపావళి పండుగ నాడు ఉచిత గ్యాస్ లబ్ధిదారు లకు అందనుంది. ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ ధర చెల్లించిన 48 గంటల్లో లబ్ధిదారుల బ్యాంకు ఖాతా ల్లో ప్రభుత్వం తిరిగి జమ చేస్తుంది. ఈ మేరకు తొలిరోజు గ్యాస్ బుక్ చేసుకున్న లబ్ధిదారుల ఫోన్‌కు ప్రభుత్వం నుంచి మెసేజ్ వచ్చింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ దీపావళి నుండి అందిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల "దీపం-2" పథకంలో నమోదు కాబడినందున శుభాకాంక్షలు. మీ సబ్సిడీ అమౌంట్,మీరు సిలిండర్ డెలివరీ తీసుకున్న 48 గంటలలో మీ బ్యాంకు ఖాతా నందు జమ చేయబడుతుందని తెలియచేస్తున్నాము.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము.

ప్రారంభమైన గ్యాస్ బుకింగ్స్

ఉచిత గ్యాస్ కోసం మంగళవారం నుంచి బుక్ చేసుకోవాలని ప్రభుత్వం సూచించడంతో మొదటి రోజు జిల్లాలో 5 వేల బుకింగ్స్ నమోదయ్యాయి. నమోదైన బుకింగ్స్ వివరాలు అధికార యంత్రాంగం సేకరించనుంది. దీపావళి పండుగ రోజున ఉచిత గ్యాస్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభి స్తారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందడం ద్వారా ఒక్కొక్క కుటుంబానికి రూ. 2520 ఆదా అవుతుందని అంచనా.

మార్గదర్శకాలు విడుదల

ఉచిత గ్యాస్ పొందడానికి ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ప్రధానంగా ఆధార్‌కార్డు, బియ్యం కార్డు కలిగి ఉండాలి. ఆధార్ నెంబర్‌తో లింక్ చేయబడిన బ్యాంకు ఖాతా, గ్యాస్ కనెక్షను కలిగి ఉండాలి. ఈ వివరాలతో అర్హుల జాబితా సంబంధిత గ్యాస్ ఏజెన్సీల వద్ద సిద్ధంగా ఉంది. గ్యాస్ బుకింగ్ చేసుకుని సిలిండర్ పొందిన తర్వాత యథాప్రకారం ఏజెన్సీకి సొమ్ము చెల్లించాలి. అర్హుల మొబైల్ నెంబరుకు మెసేజ్ వస్తుంది. మెసేజ్ వచ్చిన లబ్ధిదారు ఖాతాలో గ్యాస్ సిలిండర్‌కు చెల్లించిన మొత్తం రెండు రోజులలో ప్రభుత్వం జమ చేస్తుంది. మొదటి సారి గ్యాస్ సిలిండర్ కోసం ఈ నెల 29 నుంచి మార్చి 31 వరకు బుకింగ్ చేసుకోవాలి. తర్వాతి ఐదు నెలల్లో ఏ రోజు అయినా బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించారు. రానున్న ఆర్థిక సంవత్సరంలో మూడు గ్యాస్ సిలిండర్లు పొందడానికి మూడు బ్లాక్ పీరియడ్స్ నిర్ణయించారు. ఏప్రిల్ నుంచి జూలై, ఆగస్టు నుంచి నవంబరు, డిసెంబరు నుంచి మార్చి మధ్య గ్యాస్ బుక్ పొందవచ్చు.

అర్హులందరికీ ఉచిత గ్యాస్ : జేసీ ధాత్రిరెడ్డి

జిల్లాలో అర్హులందరికీ ఈ నెల 31 నుంచి ఉచిత గ్యాస్ పంపిణీ కానున్నట్లు జేసీ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింద న్నారు. ప్రతి ఏడాది ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకు ఆర్థిక సంవత్సరంగా పరిగణించి ప్రతి నాలుగు నెలల కాలానికి ఒక సిలిండర్ అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ నెల 29న బుకింగ్ ప్రారంభం కాగా 31న డెలివరీ అయితే సబ్సిడీ వర్తిస్తుందన్నారు.



కాత్రేనిపాడు వద్ద వాగులో ట్రాక్టర్ రోడ్డు మార్జిన్‌లో ట్రక్కు

వాగులో ట్రాక్టర్ పల్టీ

ఇసుక ట్రాక్టర్ల మితిమీరిన వేగం.. హడలిపోతున్న ప్రజలు

ముసునూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలో బలివే, యల్లాపురం, వలసపల్లి ఇసుక ట్రాక్టర్లు మితిమీరిన వేగంతో దూసు కుపోతున్నాయి. చెవులు బద్దలయ్యే టేప్ రికార్డర్ల మోతతో ట్రాక్టర్లు వెళ్లడంతో ప్రజలు హడలి పోతున్నారు. సోమవారం రాత్రి కాత్రేని పాడు వద్ద ఒక ట్రాక్టర్ వాగులో పల్టీ కొట్టింది. డ్రైవర్ స్టీరింగ్ కింద ఇరుక్కుపోవడంతో అటువైపు వెళుతున్న వాహనదారులు కాపాడారు. ట్రక్కు రోడ్డు మార్జిన్‌లో మొక్కల మధ్య చిక్కుకుపోయింది. జన సంచారం లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. అదే పగటి సమయం అయితే ద్విచక్ర వాహనాలు, ప్రజలతో రద్దీగా ఉంటుంది. చాలా పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని స్థానికులు చెబుతున్నారు. ట్రాక్టర్ల వేగాన్ని నియంత్రించేలా రవాణ శాఖ అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ట్రాక్టర్లకు సరైన ధ్రువపత్రాలు, ఫిట్‌నెస్, డ్రైవర్ లైసెన్స్, పన్ను చెల్లింపు, ట్రాక్టర్లలో సౌండ్ బాక్స్‌లపై ప్రత్యేక తనిఖీలు చేస్తే కొంత ప్రయోజనం ఉంటుందని పలువురు భావిస్తున్నారు.

జాగ్రత్తలు తీసుకోండి

- బాణసంచా దుకాణాలు పరిశీలించిన ఎస్పీ
- భద్రతా చర్యలపై సూచనలు

ఏలూరు క్రైం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): బాణసంచా దుకాణాల వద్ద అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ కేపీఎస్.కిశోర్ ఆదేశించారు. ఏలూరు ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలను మంగళవారం ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ప్రతి దుకాణం వద్ద వైఫై సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, వైఫై లింక్ ఏలూరు కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం చేయాలన్నారు. పోలీస్ పర్యవేక్షణతో ఉపద్రవం ఎదురైతే వెంటనే పోలీస్ సహాయం అందించే అవకాశం ఉంటుందన్నారు. బాణసంచా దుకాణాల వద్ద ప్లాస్టిక్ వస్తువులు అనుమతించరాదని, కరెంటు వైర్లతో జాగ్రత్తగా ఉండాలన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు నీరు, ఇసుక, ఫైర్‌సేఫ్టీ సాధనాలు ఉంచాలని సూచించారు. డీఎస్పీ డి శ్రావణ్‌కుమార్, త్రిటౌన్ సీఐ ఎస్ కోటేశ్వరరావు ఉన్నారు.

బాణసంచా కాల్చేటప్పుడు పిల్లలు, పెద్దలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరు ఆనందంగా పండుగ జరుపుకోవాలని ఎస్పీ కేపీఎస్ కిశోర్ సూచించారు. ఎక్కువ శబ్దం వచ్చే బాణసంచా వద్దని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు గ్రీన్ బాణసంచా ఉపయోగించాలన్నారు. వాతావరణ కాలుష్య నియంత్రణ మండలి నిర్ణయించిన మోతాదులో కాపాడుకోవాలన్నారు. ఎవరైనా అనధికారికంగా బాణసంచా అమ్మకాలు కొనసాగిస్తే వెంటనే 95503 51100 నెంబరుకు లేదా 112కు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. దీపావళి పండుగ రోజున ప్రజలు వారి కుటుంబ సభ్యులతో ఆహ్లాదంగా రాత్రి పది గంటల వరకూ మాత్రమే బాణసంచా కాల్చుకోవచ్చునని సూచించారు. ఎవరైనా రోడ్లపై ఇతరులకు ఇబ్బంది కలిగించేలా కాలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఓటర్ల ముసాయిదా జాబితా
వచ్చే నెలలో కొత్త ఓటర్ల నమోదు
జనవరి 6న తుది ప్రచురణ 8



శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానము
ద్వారకాతిరుమల (చిన్నతిరుపతి), ఏలూరు జిల్లా,ఆం.ప్ర.-534426
Phone: 08829-271427 (enquiry), 271469 (temple)
E-mail:eo_dwarakatirumala@yahoo.co.in
Website: www.dwarakatirumal.org

శ్రీవారి నిత్య కార్యక్రమాలు	శని,ఆదివారము	ఇతర దినములు
దేవాలయం తెరచుట,తీర్థపు బిందె	ఉ॥గం.03-30	ఉ॥గం.04-00
సుప్రభాతం	ఉ॥గం.04-00	ఉ॥గం.04-30
ప్రాతఃకాలార్చన,బాలభోగము,గోష్ఠి	ఉ॥గం.04-30	ఉ॥గం.05-00
సర్వదర్శనం	ఉ॥గం.05-30	ఉ॥గం.06-00
ఆర్జిత పూజలు	ఉ॥గం.07-00	ఉ॥గం.07-00
నిత్యార్జిత కళ్యాణం	ఉ॥గం.09-30	ఉ॥గం.09-30
మహానివేదన	మ॥గం.12-30	మ॥గం.12-00
దేవాలయ విరామం	మ॥గం.01-30 నుండి గం.3-00	
ప్రభుత్సోత్సవము	మ॥గం.03-00 నుండి గం.3-30	
సర్వదర్శనము	మ॥గం.03-00 నుండి గం.5-30	
సాయంకాలార్చన	సా॥గం.05-30 నుండి గం.7-00	
సర్వదర్శనము	రా॥గం.07-00 నుండి గం.8-30	
సేవాకాలము	రా॥గం.08-30 నుండి గం.8-40	
ఏకాంతసేవ (ప్రవళింపుసేవ)	రా॥గం.09-30లకు	

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్టు :

ద్వారకాద్రిపై వకుళమాత అన్నప్రసాద భవనములో ప్రతిరోజు ఉదయం,రాత్రి భక్తులకు అన్నప్రసాద వితరణ జరుపబడుచున్నది. ఈ ట్రస్టు ద్వారా భక్తుల నుండి విరాళము స్వీకరించబడుచున్నవి.
శాశ్వత అన్నప్రసాద పథకము :

1.మహా అన్నప్రసాద దాత	రూ.3,65,000/-లు ఆపైన
2.మహారాజ పోషకులు	రూ.1,00,000/-లు ఆపైన
3.రాజ పోషకులు	రూ.50,000/-లు ఆపైన
4.పోషకులు	రూ.10,000/-లు నుండి 50,000/-లోపు
5.దాతలు	రూ.2,116/-లు నుండి 10,000/-లోపు

విరాళములకు సెక్షన్ 80జి క్రింద విరాళములకు ఇన్‌కమ్‌టాక్స్ మినహాయింపు కలదు.

శ్రీ వెంకటేశ్వరస్వామి వారి శాశ్వత గోసంరక్షణ పథకం:

గోవు శరీరము సకల దేవతలకు నివాస స్థానమని మన శాస్త్రములన్నియు ఉద్ఘోషించుచున్నవి. గోమహిమ మహోన్నతమైనది గోవు యొక్కదర్శనము, సర్వదర్శనము, అర్చనము వలన సమస్త దేవతలను పూజించిన ఫలం దక్కుతుంది. శ్రీస్వామి వారికి సమర్పించినగోవులను దైవప్రసాదంగా భావించి, పశుపోషణ పట్ల అనుభవం గల రైతులకు గోశాలలోని గోవులను సంబంధిత నియమావళికి లోబడి దత్తత ఇవ్వడం జరుగుతున్నది. దేవాలయ ప్రాంగణంలో సప్తమాతృకల రూపంగా సప్తగోకులం ప్రారంభించబడింది. అందు గోపూజలు నిర్వహించుటకు గోవులకు, నవధాన్యాలు, బెల్లం వగైరాలు పెట్టుటకు ఆ సదుపాయం కల్పించబడినది.భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొనగలరు. (విరాళములకు సెక్షన్ 80(జి) క్రింద ఇన్కమ్ టాక్స్ మినహాయింపుకలదు.

ప్రధాన ఆలయ సేవలు :

నిత్యార్జిత కళ్యాణము	రూ.2000/-	వేద ఆశీర్వచనము	రూ.1,116/-
కుంకుమ పూజ	రూ.300/-	ఆర్జిత బ్రహ్మోత్సవము	రూ.516/-
గోపూజ పూజ	రూ.116/-	గరుడోత్సవము,శేషవాహనోత్సవము	రూ.1,000/-
సుప్రభాత సేవ	రూ.200/-	స్వర్ణ తులసి దళార్చన (బుధవారం మాత్రమే)	రూ.2,116/-
అష్టోత్తరం పూజ	రూ.500/-	పునర్వసు నక్షత్ర శ్రీరామ ఉత్సవము	రూ.1,116/-
అతి శీఘ్రదర్శనము	రూ.200/-	సర్వకైంకర్య సేవ	రూ.3,116/-
శీఘ్రదర్శనము	రూ.100/-	పూల అలంకరణ సేవ	రూ.5,116/-
స్నపన (శుక్రవారం మాత్రమే)	రూ.301/-		

అధ్యక్షులు మరియు వ్యవస్థాపక ధర్మకర్త
కార్యనిర్వహణాధికారి





స్ట్రీట్ ఫుడ్‌తో జర జాగ్రత్త

జనం చాలామంది ఇప్పుడు బయటితిళ్లకు అలవాటు పడిపోయారు.. అందుకే ఎక్కడ చూసినా బజ్జీల బండ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు వెలుస్తున్నాయి. సాయంత్రం అయ్యేసరికి పానీపూరి బండి దగ్గరకు పరుగు తీస్తున్నారు..అయితే ఇది ఎంత ప్రమాదకరమో తెలియడం లేదు. స్ట్రీట్ ఫుడ్స్ తినడం వల్ల ప్రాణాలకే ప్రమాదం అని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో ఓ మహిళ తనకిష్టమైన మోమోస్ తిని ప్రాణాలు పోగొట్టుకుంది. చాలా మంది అస్వస్థతకు గురయ్యారు..



ఒకప్పుడు ఇంట్లో వంట చేస్తే చుట్టుపక్కల నాలుగు ఇళ్లవరకూ ఆ వాసన వెళ్లేది. పండగలు వస్తున్నాయంటే చాలు ప్రతీ ఇంట్లోనూ పిండివంటల ఘుమఘుమలే.. దూరప్రాంతాల నుంచి ఏ సమయంలో చుట్టాలు వచ్చినా అప్పటికప్పుడు వండి పెట్టేవారు. కానీ ఇప్పుడే ఏం చేస్తున్నారు. బయటకు వెళ్లి ఏదో ఒకటి టక్కున కొని తీసుకొచ్చి పెట్టేస్తున్నారు. లేదంటే ఫుడ్ ఆర్డర్ ఇచ్చేస్తున్నారు. గతంలో పట్టణాల్లో మాత్రమే ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కనిపిస్తూ ఉండేవి. ఇప్పుడు పల్లెలకు కూడా పాకింది. పట్టణాలలో ఉద్యోగం, చదువురీత్యా ఉండే బ్యాచ్‌లర్స్ ఇంట్లో కూరలు వండుకోలేక కేవలం అన్నం మాత్రం వండుకుని కూరలు బయట నుంచి తెచ్చుకు తింటున్నారు. బయట వండే రుచులకు బాగా అలవాటు పడిపోయారు. ఫలితంగా అనవసరంగా రోగాలను కొని తెచ్చుకుని ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో ఎక్కువగా ఫుడ్ తింటే 60 సంవత్సరాలకు వచ్చే దీర్ఘకాలిక రోగాలన్నీ 20 లేదా 30 ఏళ్లకే వచ్చేస్తాయని ఇది చాలా ప్రమాదమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు పానీ పూరి అంటే పడిచస్తారని మసాలా నీటిలో ప్రమాదకర బ్యాక్టీరియాతో ఆరోగ్యానికి చేటు అని చెబుతున్నారు. -పెంటపాడు

బయటి ఆహారం ప్రమాదమే



ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో తినే ఆహారం చాలా ప్రమాదకరం. ఎందుకంటే మన ఇంట్లో చేసినట్టుగా బయట చేయరు. వంటలకు నిల్వ నూనె వాడతారు. దీనివల్ల చాలా తొందరగా బీపీ, షుగర్, అల్సర్ లాంటి రోగాలు వచ్చేస్తాయి. బయట తినేస్థాయి పెరిగిందంటే ఇంతకంటే ప్రమాదకరమైన రోగాలు కూడా వస్తాయి. ఇటువంటి ఆహారం తీసుకోవడం వల్ల హార్ట్ ఎటాక్‌లు కూడా వచ్చే అవకాశం ఉంది. బయట తినే ఫుడ్‌లో రుచి కోసం టేస్టింగ్ సాల్ట్ కలుపుతారు. దీనివల్ల కాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. ముఖ్యంగా పిల్లల్ని ఈ ఇటువంటి ఆహారానికి దూరంగా ఉంచాలి.

- డాక్టర్ తోట రాజేష్‌కుమార్ , పీహెచ్‌సీ వైద్యుడు, పెంటపాడు

ప్రతీ విద్యార్థికో నంబర్

ఒకే దేశం.. ఒకే చట్టం...ఒకే విద్యావిధానం.. స్ఫూర్తిగా కేంద్ర ప్రభుత్వం దేశంలో విద్యార్థులందరికీ అధీకృత నమోదు సంఖ్యను కేటాయించడం కోసం అపార్ నమోదు పక్రియ ప్రారంభించింది. ప్రస్తుతం అమలులో ఉన్న ఆధార్ కార్డులో వివరాలతో యూడైస్ ప్లస్‌లో వివరాలు సరితూగిన తర్వాతే విద్యార్థులకు అపార్ ఐడీ నమోదు చేయబడుతుంది. ఉమ్మడి పశ్చిమ గోదావరి ఉపాధ్యాయులంతా ఇప్పుడు అపార్ ఐడీ వివరాల నమోదులో తలమునకలై ఉన్నారు ..

-నిడమర్రు /భీమవరం ఎడ్యుకేషన్





స్కూల్ విద్యార్థులకు అపార్ కార్డులు

విద్యార్థి విద్యా వివరాలన్నీ నిక్షిప్తం

వివరాల నమోదులో పాఠశాలల ఉపాధ్యాయులు తలమునకలు

ఇబ్బందులను అధిగమించేందుకు విద్యాశాఖ చర్యలు

అపార్ ఐడీ ఎందుకు ?

అపార్ నమోదు ద్వారా విద్యార్థుల భవిష్యత్ అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యా శాఖాధికారులు తెలియజేస్తున్నారు. విద్యార్థి 1వ తరగతి పాఠశాల ప్రవేశ సమయంలో పూర్తి వివరాలు నమోదు చేస్తారు. ఆధార్‌కార్డులో డిజిటల్‌రూపంలో కూడా వివరాలు నమోదు చేయబడతాయి. అపార్ కార్డు ఐడీ ద్వారా ఆధార్ కార్డు వివరాలతో పాఠశాల ప్రవేశ వివరాలు అనుసంధానం చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. దీని ద్వారా ఒక విద్యార్థి 1 వ తరగతిలో ప్రవేశ సమయంలో చేయబడిన వివరాలు అతను పీజీ పూర్తి చేసి ఉద్యోగ సాధించేవరకు డిజిటల్ రూపంలో పొందుపరచబడి ఉంటాయి. దీని ద్వారా విద్యార్థుల ఉన్నత విద్యాప్రవేశాల సమ యంలో ఆ విద్యార్థి అపార్ ఐడీ నంబర్ చెబితే అతని గత విద్యా సంబంధిత చరిత్ర అంతా ఆన్‌లైన్‌లో చూడవచ్చు. ఉన్నత విద్యా ప్రవేశా లకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. అలాగే ఉద్యోగ అన్వేషణ సమయంలో కూడా విద్యార్థి విద్యా ప్రగతి వివరాలు కూడా అ సంస్థ పరిశీలించుకోవడానికి ఉపయోగపడతాయి. దీని ద్వారా విద్యార్థి ఆల్ టైం ట్రాక్ రికార్డు నమోదు అవుతుంది. కొంతమంది విద్యార్థులు వివిధ రాష్ట్రాలలో వివిధ విద్యాసంస్థల్లో ఏకకాలంలో నమోదవుతూ విద్యాభ్యాసం సాగిస్తుంటారు. మల్టిపుల్ ప్రవేశాల నివారణకు ఇది దోహద పడుతుంది.

ఎలా నమోదు చేస్తారు ?

అపార్ కార్డులు విద్యార్థులకు అందించేందుకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోని 1వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థుల వివరాలు పరిశీలిన చేయాల్సి ఉంది. స్టూడెంట్ డేటా బేస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా అపార్ కార్డులు ఇవ్వనున్నారు. దానిలో భాగంగా కమిషన్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అన్ని విద్యాశాఖలలో వివరాలు సేకరణ మొదలు పెట్టారు. పశ్చిమ గోదావరి జిల్లాలో 1,385 ప్రభుత్వ పాఠశాలలో లక్ష 4 వేల మంది విద్యార్థులు 495 ప్రైవేటు పాఠశాలల్లో లక్ష 35 వేల మంది విద్యార్థులు మొత్తం 2 లక్షల 39 వేల మంది ఉన్నారు. ఏలూరు జిల్లాలో ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలలు 2,364 ఉండగా 3 లక్షల 60 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇప్పటివరకు 30 శాతం మంది విద్యార్థులకు అంటే లక్షా ఎనిమిది వేల మందికి అపార్ నమోదు పూర్తయింది. స్కూల్ రికార్డు పేరులో గాని, ఆధార్‌లో గాని,యూడైస్ పోర్టల్‌లో తప్పులు ఉంటే సరిచేయాలి. స్కూల్ రికార్డులో తప్పును పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధార్ కార్డు ఆధారంగా సరిచేస్తారు. ఆధార్ కార్డులో తేడా ఉంటే మీ-సేవలో సరిచేయించుకోవాలి. ఇలా అన్నీ కరెక్టుగా ఉంటేనే అపార్ నమోదు చేస్తారు. ఇప్పటివరకు పాఠశాల విద్య అభ్యసించే విద్యార్థులకు కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నందు స్టూడెంట్ ఐడీ ఉండేది. దానిని క్లోజ్ చేసేస్తున్నారు. ఇప్పుడు దానిస్థానంలో కొత్తగా అపార్ ఐడీ క్రియేట్ చేస్తున్నారు.

నమోదులో కష్టాలు

అపార్ ఐడీకి సంబంధించి వివరాలు నమోదులో ఉపాధ్యా యులు చాలా కష్టాలు ఎదుర్కొం టున్నారు. గతంలో తప్పుల తడకగా చేయబడిన యూడైస్‌లో విద్యార్థి వివరాలతో నేడు ఆధార్ వివరాలు సరితూగకపోవడంతో అపార్ ఐడీ నమోదు ముందుకు సాగడం లేదు. నూటికి 70% వివరాలు సక్ర మంగా ఉన్నప్పటికీ ఆధార్ కార్డులో విద్యార్థుల వివరాల నమోదులో దొర్లిన తప్పులు తడకల వల్ల, యూడైస్‌లో విద్యార్థుల వివరాలు నమోదులో దొర్లిన తప్పుల వల్ల ఉపాధ్యాయులు వివరాలు నమోదులో తలలు పట్టుకొని కూర్చొంటున్నారు. వివరాలు నమోదులో ఏర్పడుతున్న ఇబ్బందులను తొలగించడానికి ప్రభుత్వం ప్రతి మండలంలో ప్రత్యేక ఆధార్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపడు తుందని జిల్లా విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. అలాగే యూడైస్‌లో కూడా చిన్నపాటి వివరాల నమోదు తప్పులు సరిచేయడానికి ప్రత్యేకంగా పోర్టల్‌లో ఎడిట్ ఆప్షన్ కూడా ఇస్తారు.

అపార్ అంటే..

కేంద్ర మానవ వనరుల శాఖ దేశంలో చదువు తున్న విద్యార్థులందరికీ ఏకీకృత ధ్రువీకరణ నంబర్‌ను కేటాయించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్ అవసరాలకు ఉపయోగపడే విధంగా ఐడీ నెంబర్‌ను కేటాయిస్తారు.దీనినే అపార్ (apaar ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) కార్డుగా పిలుస్తున్నారు.

అపార్‌తో విద్యార్థులకు ప్రయోజనం



ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో 1 నుంచి 10 వరకు చదివే ప్రతి విద్యార్థికి అపార్ ఐడీ అందించేందుకు ఆన్‌లైన్‌లో ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు వివరాలు నమోదు చేయాలి. ప్రస్తుతం యూడైస్ వెబ్‌సైట్‌లో నమోదైన విద్యార్థుల వివరాలతో ఆధార్ వివరాలు సరి పోవాలి. ఈ విషయంలో కొన్ని ఇబ్బందులు తొలగించడం కోసం యూడైస్ వెబ్‌సైట్‌లో ఎడిట్ ఆప్షన్ ఇచ్చారు. అలాగే ఆధార్ వివరాలలో తప్పులు సరిచేయడం కోసం ప్రతి మండలంలో ప్రత్యేకంగా ఆధార్ సెంటర్ ఏర్పాటుకు కలెక్టర్ వెట్రిసెల్వీ ఏర్పాట్లు చేస్తున్నారు. అపార్ కార్డు విద్యార్థి భవిష్యత్ విద్యాభ్యాసానికి, ఉన్నత విద్యా ప్రవేశాలకు, ఉద్యోగ అన్వేషణ పక్రియలో ఎంతగానో ఉపయోగపడుతుంది.

-ఎస్.అబ్రహం డీఈవో, ఏలూరు జిల్లా

సివిల్ సర్వీస్ క్రీడా పోటీలకు ఎంపికలు

స్పోర్ట్స్ కాలమ్

ఏలూరు రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి):శాప్ ఆదేశాల మేరకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఏలూరులోని అల్లూరి సీతారామరాజు స్టేడియంలో సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల క్రీడాపోటీల ఎంపికలు నిర్వహించారు. ఈ పోటీల్లో అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, చెస్, క్రికెట్, ఫుట్‌బాల్, ఖోఖో విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఉద్యోగులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. సుమారు 100 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు పర్యవేక్షించారు.



పోటీల్లో పాల్గొన్న ఉద్యోగులు







కైకరంలో జిల్లా స్థాయి ఖోఖో ఎంపిక పోటీలు

ఉంగుటూరు అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : చదువు తోపాటు క్రీడలలో రాణించి జిల్లా, రాష్ట్ర స్థాయిలలో మంచి పేరు సంపాదించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం కైకరం ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ఖోఖో పోటీలు ప్రారంభించారు. అండర్ -14, అండర్ - 17 బాలురు, బాలికల విభాగంలో ఎంపిక పోటీలు నిర్వహించారు. జిల్లాలోని 15 నియోజవకవర్గాల నుంచి 700 మంది క్రీడాకారులు, 40 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సర్పంచ్ కలగాల గోపి, ఎంపీపీ ఘంటా శ్రీలక్ష్మీ, జడ్పీటీసీ కోటిపల్లి జయలక్ష్మీ, ఆర్గనైజింగ్ అధ్యక్ష కార్య దర్శులు గుళ్ల ప్రసాదరావు, జి.నాగసుధ, విద్యాకమిటీ చైర్మన్ అల్లూరి జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ పోటీలకు చింతలపూడి విద్యార్థిని

చింతలపూడి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బి.భార్గవి జార్ఖండ్ రాష్ట్రం రాంచీలో నవంబరులో జరిగే జాతీయ పోటీలకు ఎంపికైందని కళాశాల ప్రిన్సిపల్ హెచ్.శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల కడపలో జరిగిన అండర్-19 రాష్ట్ర స్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ పోటీలలో డిస్క్‌త్రోలో చాంపియన్ షిప్ పొంది సిల్వర్ మెడల్ సాధించిందని, జాతీయ పోటీలకు ఎంపికవడంపై అధ్యాపకులు అభినందించారు.

ఓటర్ల ముసాయిదా జాబితా

వచ్చే నెల నుంచి కొత్త ఓటర్ల నమోదు

అభ్యంతరాలు డిసెంబరు 24లోపే పరిష్కారం

వచ్చే ఏడాది జనవరి 6న తుది ప్రచురణ



(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

ఓటర్ల ముసాయిదా జాబితాను మంగళవారం జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి విడుదల చేశారు. 2025 జనవరి నాటికి 18 ఏళ్ళు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కలెక్టరేట్‌లో ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశమయ్యారు. మూడు నెలల క్రితమే ఎన్నికలు జరిగిన నాటికి, తాజాగా ముసాయిదా ప్రకటించిన నాటికి ఓటర్ల పెరుగుదల అత్యంత స్వల్పంగా నమోదైంది. ఈ మూడు మాసాల వ్యవధిలో పెరిగిన ఓటర్ల సంఖ్య 1006గా ఉంది. అలాగే పురుషులు, మహిళా ఓటర్లలో పెరుగుదల అత్యల్పమే. ఏలూరు జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 16 లక్షల 38 వేల 436గా నమోదైంది. పురుష ఓటర్లు గతంలో 7 లక్షల 99 వేల 241 ఉండగా తాజా ముసాయిదాలో ఈ సంఖ్య 7 లక్షల 99 వేల 781గా నమోదు కాగా మొత్తం మీద 540 మంది పెరిగారు. మహిళా ఓటర్లు గతంలో 8 లక్షల 38 వేల 063గా ఉండగా, ఇప్పుడు 8 లక్షల 38 వేల 5431 నమోదవగా 468 మంది ఓటర్లు పెరిగారు. ఓటర్ల సవరణపై నెల రోజులపాటు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరిస్తామని, గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలు బీఎల్‌వోలను నియమించుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు. బూత్ స్థాయిలో నవంబర్ నెలలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన శని, ఆదివారాల్లో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తారని, బీఎల్‌వోలు బూత్ వద్దే క్లెయిమ్‌లను, అభ్యంతరాలను స్వీకరిస్తారన్నారు. సమావేశంలో డీఆర్‌వో బి.విశ్వేశ్వరరావు, నెర్సు బాలరాజు (బీజేపీ), ఎస్.బాబూ ప్రసాద్ (కాంగ్రెస్), ప్రసాద్ (సీపీ ఐఎం), సిరా భరత్, డి.రత్నబాబు (బీఎస్పీ), బాలానందం, అచ్యుతబాబు, టి.విష్ణు (టీడీపీ), ఎ.రవి, పి.ఆది శేషు (సీపీఎం) పాల్గొన్నారు.

పశ్చిమలో 14.71 లక్షల మంది..

భీమవరం టౌన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాను వచ్చే ఏడాది జనవరి 1వ తేదీ నాటికి పూర్తిస్థాయి ఓటర్ల జాబితా ప్రకటించనున్నది. అందులో భాగంగా మన జిల్లాకు సంబంధించిన డ్రాఫ్టును మంగళవారం విడుదల చేశారు. 29వ తేదీ నుంచి వచ్చేనెల 28 వతేదీవరకు అభ్యంతరాలకు దరఖాస్తులను అందించవచ్చు. ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకునే అవకాశం ఉంది. వచ్చేనెల 9, 10, 23,24 తేదీల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి వచ్చిన దరఖాస్తులను డిసెంబరు 24వ తేదీ నాటికి పరిష్కరిస్తారు. వచ్చే ఏడాది జనవరి 1న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు. 6న పూర్తిస్థాయి ఓటర్ల జాబితా విడుదల చేస్తారు. దీని ప్రకారం జిల్లాలో 14 లక్షల 71 వేల 189 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 7 లక్షల 20 వేల 781 మంది ఉండగా మహిళలు 7 లక్షల 50 వేల 329 మంది ఉన్నారు. థర్డ్ జండర్స్ 79 మంది ఉన్నారు.

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	థర్డ్ జెండర్	మొత్తం ఓటర్లు
ఉంగుటూరు	1,01,545	1,04,930	06	2,06,531
దెందులూరు	1.09,286	1,15,388	08	2,24,682
ఏలూరు	1,12,308	1,22,714	46	2,35,068
పోలవరం	1,22,959	1,31,372	09	2,54,340
చింతలపూడి	1,34,294	1,38,778	40	2,73,112
నూజివీడు	1,18,063	1,20,863	10	2,38,936
కైకలూరు	1,01,276	1,04,486	05	2,05,767
మొత్తం	**7,99,781**	**8,38,531**	**124**	**16,38,436**
ఆచంట	88,730	91,020	4	1,79,754
పాలకొల్లు	95,819	99,362	8	1,95,189
నరసాపురం	84780	85,916	---	1,70,696
భీమవరం	1,22,569	1,30,002	50	2,52,621
ఉండి	1,10,209	1,14,583	2	2,24,794
తణుకు	1,14,285	1,19,944	5	2,34,234
టీపీ గూడెం	1,04,389	1,09,502	10	2,13,901
మొత్తం	**7,20,781**	**7,50,329**	**79**	**14,71,189**



ఎంపికైన బాలుర జట్టు

బాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి జట్లు ఇవే

పెనుమంట్ర, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) :పెను మంట్ర మండలం మార్టేరులో స్కూల్ గేమ్స్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో 13 జిల్లాల నుంచి ఆడిన టీంల నుంచి బాలుర జట్టు బాలికల జట్టు ఎంపిక చేసినట్లు స్పోర్ట్స్ సెక్రెటరీ చక్రవర్తి, రాష్ట్ర బాస్కెట్బాల్ సెక్రెటరీ మల్లేశ్వర రావు తెలిపారు బాలికల విభాగంలో ఎస్కే ఆసరా(కృష్ణా జిల్లా) బి.ప్రణవి (కృష్ణా జిల్లా) జీ.కిరణ్మయి (అనంతపురం) మానస (తూర్పుగోదావరి) పి.నందిని (పశ్చిమ గోదావరి) హిమ వర్షా (అనంతపురం) చరిష్మా (ఈస్ట్ గోదావరి) నేహా(చిత్తూరు) దుర్గ (కృష్ణ) ఎస్.కె ఫర్హాన్ (గుంటూరు) ఐశ్వర్య (వైజాగ్) మౌనిక (కర్నూల్) స్టాండ్ బైగా అమృత(వెస్ట్ గోదావరి) హర్షిత(ఈస్ట్ గోదావరి) దేదీప్యసాయి (అనంతపురం) ఎంపిక చేసినట్లు ప్రకటించారు బాలుర విభాగం రాష్ట్ర జట్టు ఎంపిక బాలాజీ (కృష్ణ) రేవంత్ (కృష్ణ) కిషోర్, సాంబశివ (వెస్ట్ గోదావరి) మదన్ (నెల్లూరు) హేమంత్ (తూర్పుగోదావరి) సంజయ్(అనంతప్ురం) పి జాషువా(నెల్లూరు) లలిత్(చిత్తూరు) కేదార్(కృష్ణా) భరత్ వర్ధన్ (విశాఖ) అఖిల్(గుంటూరు) స్టాండ్‌బైగా స్వర్ణ కుమార్ (కర్నూల్) తేజ హర్ష (తూర్పు గోదావరి) యశ్వంత్ (అనంతపురం)ఎంపికయ్యారు.



ఎంపికైన బాలికల జట్టు

పట్టిసీమలో వసతులేవి ?

కార్తీకమాసంలో భక్తుల తాకిడి

ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

కార్తీక మాసం వచ్చేస్తోంది. ప్రసిద్ధి చెందిన పట్టిసీమ శివక్షేత్రానికి రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తూంటారు. కార్తీక మాసం నెలరోజుల పాటు ఆలయానికి భక్తుల రాకపోకలు ఉంటాయి.ఈ నేపథ్యంలో ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు పడకుండా చర్యలు చేపట్టాల్సి ఉంది. ఆలయ ప్రాంగణంలో మంచినీటి సరఫరా చేసే ఆర్వో ప్లాంటు పని చేయడంలేదు. దీంతో ఆలయ సిబ్బంది బోరు నుంచి మోటార్ల ద్వారా తోడిన నీటిని నేరుగా భక్తులకు అందిస్తున్నారు. ఫెర్రీ రేవులో ఉన్న మరుగుదొడ్ల నిర్వహణ లోపం వల్ల దుర్గంధం వస్తోంది. నీటి సదుపాయం లేక అధ్వాన్నంగా ఉన్నాయి. ఫెర్రీ రేవు వద్ద గానీ ఇసుక తిన్నెల్లో గానీ మహిళలు దుస్తులు మార్చుకునే తాత్కాలిక గదులు లేకపోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. ఆలయం వైపు నదీ తీరంలో భక్తులు స్నానాలాచరించే ప్రాంతాల్లో లోతు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంది. బారికేడింగ్ లేకపోవడం వల్ల భక్తులు నదీ ప్రమాదాల బారినపడే ప్రమాదం ఉంది. ఆలయానికి రాకపోకలు సాగించే రేవు లాంచీ నిర్వాహకులు పరిమితికి మించి భక్తులను ఎక్కించుకోవడం , లైఫ్ జాకెట్లు ఉన్నా వేసుకోకపోవడం లాంచీల రాకపోకలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. నదీ స్నానాల కోసం ఫెర్రీ రేవు అనువుగా లేకపోవడం వల్ల భక్తులు పుణ్య స్నానాలు చేసేందుకు గతంలో పట్టిసీమ ఫెర్రీరేవులో ఏర్పాటు చేసిన షవర్లకు మరమ్మతులు చేయిస్తే బావుంటుందని పలువురు భక్తులు సూచిస్తున్నారు. లాంచీ నిర్వాహకులు నిర్దిష్ట ధరల నియమం పాటించకుండా చార్జీలు వసూలు చేస్తున్నారని భక్తులు గగ్గోలు పెడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- పోలవరం



కానరాని బట్టలు మార్చుకునే గదులు

ఉపయోగంలో లేని ఆర్వో సిస్టం



పని చేయని షవర్లు





ఇదీ బస్టాండేనా !

ఆకివీడు ఆర్టీసీ కొత్త బస్టాండ్‌కు కంట్రోలర్ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. కొత్త బస్టాండ్‌లో కార్లు పార్కింగ్ చేస్తు న్నారు. విద్యార్థులు క్రికెట్ ఆడుకుంటున్నారు. దీంతో బస్సులు బస్టాండ్ పాయింట్‌లోకి రాకుం డానే డ్రైవర్లు దూరంగా ఆపి వేగంగా వెళ్లిపోతుండడంతో వృద్ధులు, దివ్యాం గులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు.బస్టాండ్‌లో తాగడానికి మంచినీటి సౌకర్యం లేదు. ఆర్టీసీ కొత్త బస్టాండ్‌లో వాహనాలు పెట్టుకుంటే వాహనానికి రూ.100, క్రికెట్ ఆడుకోనిచ్చినందుకు రూ.200 స్లీపర్ తీసుకుం టున్నట్లు తెలుపుతున్నారు. బస్టాండ్ వెనుక డ్రెయినేజీ ఆక్రమణలకు గురై పూడుకు పోయింది. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోందని బస్టాండ్‌లో కూర్చోలేకపోతు న్నామని ప్రయాణికులు వాపోతున్నారు. ఇక రాత్రిళ్లు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. మందు బాబులకు నిలయంగా తయారైంది. అధికారులు జోక్యం చేసుకొని బస్టాండ్‌ను కాపాడాలని కోరుతున్నారు.

-ఆకివీడు

అధికారులు పట్టించుకోవాలి





కంట్రోలర్ లేకపోవడంతో ఇష్టానుసారంగా నడుస్తోంది. బస్టాండ్ ప్రాంగణంలో పెట్టుకుంటున్న కార్లుకు కారును బట్టి రూ.100 పైనే వసూలు చేయడం, విద్యార్థులు క్రికెట్ ఆడుకుంటున్నందుకు కూడా డబ్బులు తీసుకుంటున్నట్లు చెపుతున్నారు. రాత్రయితే మందుబాబులకు అడ్డాగా మారింది. ఆర్టీసీ డ్రైవర్లు బస్సులు బస్టాండ్ పాయింట్ లోకి వెళ్లకుండా వెళ్లిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పాలవుతున్నారు.దుర్వాసనతో బస్టాండ్‌లో కూర్చోలేకపోతున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి.

దొడ్డి అప్పారావు, ప్రయాణికుడు, మంగిన విష్ణు, స్థానికుడు, ఆకివీడు



ఆక్వా యూనివర్సిటీ భవనం

ఆక్వా వర్సిటీలో రెండు విడతల కౌన్సెలింగ్ పూర్తి

- 30 మంది చేరిక, మొదలైన తరగతులు
- నవంబరు మొదటివారంలో మూడో కౌన్సెలింగ్

నరసాపురం, అక్టోబరు29 (ఆంధ్రజ్యోతి): ఆక్వా యూనివర్సిటీలో మొదటి ఏడాది ప్రవేశాల్లో భాగంగా ఇప్పటివరకు రెండు విడతల కౌన్సెలింగ్ పూర్తయింది. 60 సీట్లకు గాను 30 సీట్లు భర్తీ అయ్యాయి. నవంబరు 1,2 తేదీల్లో మూడో విడత కౌన్సెలింగ్‌ను పూర్తి చేయనున్నారు. ఆక్వాకు సంబంధించిన డిగ్రీ మొదటి ఏడాదిలో చేరికకు 150 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్‌లో బైపీసీ చదివి ఏపీఈఏపీ ర్యాంకులు సాధించిన విద్యార్థులకే ర్యాంకుల ఆధారంగా సీట్లు కేటాయిస్తారు. 2022లో అప్పటి సీఎం జగన్ ఈ కాలేజీకి శంకుస్థాపన చేయగా.. గత ఏడాది అప్పటి మత్స్యశాఖామంత్రులు సిదిరి అప్పలరాజు మండలంలోని లక్ష్మణేశ్వ రం గ్రామంలో తాత్కాలి కంగా ఏర్పా టు చేసిన తరగతుల్ని ప్రారంభించారు. ఇప్పటికే ఒక ఏడాది పూర్తయింది. రెండో బ్యాచ్ ఈ ఏడాది అడ్మిషన్లు తీసుకుంది. మొత్తం నాలుగేళ్ల కోర్సు చదివితే డిగ్రీ పూర్తి చేసినట్టు అవుతుంది.

అరకొర వసతులతో..

రెండేళ్ల క్రితం భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసినప్పటికీ పనులు మాత్రం జరగలేదు. నరసాపురం మండలంలోని తుఫాన్ భవనంలోనే తాత్కాలిక తరగతులు నిర్వహిస్తున్నారు. ఆ భవనాన్ని కాలేజీగా తీర్చిదిద్దారు. ఈ ఏడాది అదనంగా మరో తరగతి పెరగడంతో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తాయి. ల్యాబ్‌లు కూడా లేవు. మరో చోటకు తరలించాలని ప్రయత్నిస్తున్నారు. మండలంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కాలేజీ తాత్కాలికంగా తరగతులు నిర్వహించేందుకు అంగీకరించింది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదించారు. ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలు రాలేదు. ప్రభుత్వ నిర్ణయాన్ని బట్టి తరగతుల్ని ఏర్పాటు చేస్తామని కాలేజీ డీన్ నీరజ తెలిపారు.

మరో రెండేళ్లలో పీజీ ప్రారంభం

ప్రస్తుతం యూనివర్సిటీ అయినప్పటికీ పీజీ లేదు. మరో రెండేళ్ళల్లో పీజీ ప్రారంభమవుతుంది. అంటే ఆ కాలేజీలో మొదటి ఏడాది పూర్తి చేసిన విద్యార్థులు నాల్గో సంవత్సరం డిగ్రీ పూర్తికాగానే పీజీకి అర్హులవుతారు. అప్పటి వరకు యూనివర్సిటీ కాలేజీగానే కొనసాగుతుంది. ఇప్పటివరకు ఆక్వాకు సంబంధించి డిగ్రీ కోర్సులే ఉన్నాయి. అవి కూడా కావలి, బాపట్ల, నరసాపురంలోనే ఉన్నాయి. ఈ కాలేజీల్లో డిగ్రీ పూర్తి చేసినవారంతా మరో రెండేళ్ల తరువాత ఈ యూనివర్సిటీలో చేరేందుకు అవకాశం ఉంటుంది. అప్పటిలోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.


పోలవరంలో కడమ్మ స్లూయిజ్ వద్ద అధికారులతో రైతులు

కడమ్మ స్లూయిజ్ గేట్ల పరిశీలన

పోలవరం అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : కడమ్మ స్లూయిజ్ గేట్లను అఖండ గోదావరి రివర్ బండ్ అధికారులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈ ఆనంద్‌బాబు, ఏఈ మణికంఠలతో జనసేన మండల నాయకుడు కొణతాల ప్రసాద్ మాట్లాడారు. ప్రతి ఏటా కడమ్మ స్లూయిజ్ గేట్ల ద్వారా నీటి విడుదల కష్టతరమై కొండవాగుల నీరు, కొవ్వాడ కాల్వ నీరు నిలిచి వెయ్యి ఎకరాలకు పైగా పంట నష్టం జరుగుతుందని రైతులు నష్టాల పాలవుతున్నారని ఆ ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి జలాలు గోదావరిలోకి వెళ్ళేలా ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వానికి ఈ విషయంపై నివేదిక పంపుతామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు రైతులు మంగిన కొండ, సిద్ధన వెంకటరత్నం, ఎదిరేసి వెంకట్రావు, అనిశెట్టి రాధయ్య, కరిబండి ప్రభాకర్, వారాడి సత్తిబాబు, రాంబాబు, కాపా రాంబాబు, కుడిదాల శ్రీను పాల్గొన్నారు.

వెబ్‌సైట్‌లో మున్సిపల్ టీచర్ల సీనియార్టీ జాబితా

ఏలూరు అర్బన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ఏలూరు నగరపాలక సంస్థ, మరో ఏడు పురపాలక సంఘాల పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్జీటీలు, స్కూల్ అసిస్టెంట్, తత్సమాన కేడర్ల ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించేందుకు సీనియార్టీ జాబితాలను డీఈవోఏలూరు.ఓఆర్‌జీ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు డీఈవో కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ అవదాని ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జాబితాల్లో ఏమైనా అభ్యంతరాలుంటే నవంబరు ఒకటో తేదీలోపు ఏలూరు డీఈవో కార్యాలయంలో తగిన రుజువులతో అందజేయాలని కోరారు. జిల్లాలోని పాలకొల్లు, నరసాపురం, భీమవరం, తాడేపల్లిగూడెం, కొవ్వూరు, తణుకు, నిడదవోలు పురపాలక సంఘాల పాఠశాలల్లో ఎస్జీటీ కేడర్ నుంచి స్కూల్ అసిస్టెంట్ కేడర్ ప్రమోషన్లకు మొత్తం 426మంది, స్కూల్ అసిస్టెంట్ కేడర్ నుంచి హెచ్ఎం పదోన్నతులకు 305 మందితో కూడిన సీనియార్టీ జాబితాలను సిద్ధం చేశారు. ఏలూరు కార్పొరేషన్ పాఠశాలల్లో ఎస్జీటీనుంచి స్కూల్ అసిస్టెంట్ పదోన్నతికి 226 మంది, స్కూల్ అసిస్టెంట్ కేడర్‌నుంచి హెచ్ఎం ప్రమోషన్లకు 164మందితో కూడిన జాబితాలను వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. ఇక కేడర్లవారీగా ఆయా మున్సిపాల్టీలు, కార్పొరేషన్‌లో ఎంతమందికి పదోన్నతులు ఇవ్వనున్నారో ప్రభుత్వంనుంచి మంగళవారం వరకు స్పష్టత లేదు.


స్థానికుల చేతిలో హతమైన కొండచిలువ

కొండ చిలువ హతం

పెంటపాడు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : పది అడుగుల కొండ చిలువ స్థానికుల చేతిలో హతమైంది. మండలంలోని అలంపురం ఎస్టీ కాలనీలో కొన్ని రోజులుగా కొండచిలువ తిరుగుతుంది. కాలనీలో కోళ్ళు కూడా మాయమవుతుండడంతో స్థానికులు నిఘా పెట్టారు. మంగళవారం కాలనీలోని గడివాములో పది అడుగుల కొండచిలువ కనిపించడంతో స్థానికులు కొండ చిలువను హతమార్చారు.


చెక్కు అందజేస్తున్న నారా శేషు

మలేషియాలో నృత్య ప్రదర్శనకు హర్షిత ఎంపిక

ఏలూరు రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఏలూరు సురేశ్ చంద్రబహుగుణ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న బావిశెట్టివారిపేటకు చెందిన అల్లిబిల్లి హర్షిత డిసెంబరు 27న మలేషియాలో జరిగే భారతీయ నృత్య ప్రదర్శనకు ఎంపికైంది. ప్రదర్శనకు బాలిక ఎంపిక కావడం పట్ల జనసేన నాయకులు నారా శేషు అభినందించి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించారు.

ANDHRA JYOTHI CLASSIFIEDS
ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS క్లాసిఫైడ్స్ (ప్రతిరోజు)

FINANCE
గవర్నమెంట్ రిటైర్డ్ పెన్షనర్స్‌కు (కేంద్ర/ రాష్ట్ర), ప్రభుత్వ ఉద్యోగస్తులకు (కేంద్ర / రాష్ట్ర) సులభ వాయిదాల పద్ధతిలో వెంటనే ఫైనాన్స్ చేయబడును. వెంకటేశ్వర ఫైనాన్స్. Govt. Reg.No.176/2019. Cell: 9550648668
AJD:199712

WANTED
తణుకు, సజ్జాపురంలో అపార్ట్‌మెంట్ నందు పనిచేయుటకు వాచ్‌మెన్ కుటుంబం (మరియు) ఆఫీసు వద్ద 12 గంటల డ్యూటీతో పనిచేయుటకు ఇద్దరు సెక్యూరిటీ గార్డులు కావలెను. సంప్రదించండి సెల్ : 9666955955
AJN:00000

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి

అదరగొట్టిన చిన్నారులు

- ముగిసిన విజ్ఞాన ప్రదర్శనలు
- అలరించిన విద్యార్థుల కోలాటం



ఓల్డ్, స్మార్ట్ విలేజ్‌లు..

పురాతన కాలంలోని గ్రామాలు, ప్రస్తుత స్మార్ట్ విలేజ్‌లకు మధ్య వ్యత్యాసాన్ని ప్రాజెక్ట్ రూపంలో నరసాపురం గురుకుల ఏడో వతరగతి విద్యార్థులు హెచ్ సాయిలక్ష్మి, వి స్నేహ ఓ ప్రాజెక్ట్‌ను ఆవిష్కరించారు. పురాతన కాలంలో రోడ్లులేవు, విద్యుత్ వెలుగులు కరువు. మరి ఆధునిక గ్రామాల్లో సోలార్ సిస్టం ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేయడంతో పాటు విద్యుత్‌ను బ్యాటరీలలో నిల్వ చేసి రాత్రి సమయాల్లో వినియోగించుకోవచ్చని వివరించారు.



ఎమ్మెల్యే మద్దిపాటి సమక్షంలో విద్యార్థుల కోలాట ప్రదర్శన.. విద్యార్థుల వేషధారణలు

ద్వారకాతిరుమల, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ స్కూళ్లలో కంటే ఎందులోనూ తక్కువ కాదని గురుకులాల్లో విద్యార్థులు నిరూపించారు. తమకున్న ప్రతిభాపాటవాలను జోడించి టెక్నాలజీ సాయంతో పలు ప్రాజెక్టలకు రూపకల్పన చేశారు. చూపరులను ఆలోచింప చేసే విధంగా ఉన్న ప్రాజెక్టలు అందరినీ ఆకట్టుకున్నాయి. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు వచ్చి ప్రాజెక్టులను తయారు చేసిన విద్యార్థుల నుంచి వాటి ముఖ్య ఉద్దేశ్యాన్ని అడిగి తెలుసుకుని వారిని ప్రశంసించారు. సోమవారం ద్వారకాతిరుమలలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో ప్రారంభమైన సైన్స్ ఫెయిర్ మంగళవారంతో ముగిశాయి. పలు ప్రదర్శనలతో పాటు సీతారామలక్ష్మణుల వేషధారణలు, కోలాట ప్రదర్శనలు అలరించాయి. ప్రిన్సిపాల్ బి.రాణి నేతృత్వంలో కార్యక్రమం విజయవంతమైంది.



భవిష్య భూమి-2080..

భూమిని, పరిసరాలను మనిషి కలుషితం చేస్తున్నాడు. ప్రతీ జీవి భూమిలో కలిసిపోతాడు. పెట్రో ఉత్పత్తుల వంటి ఇంధనాలను కాకుండా మనిషి సహజవనరులైన సౌరశక్తి, జలశక్తి, వాయుశక్తిలను వినియోగించాలి. పెట్రో ఉత్పత్తుల వల్ల కాలుష్యం పెరుగుతోంది. ఇది ఆపకుంటే భూమిపై ఉష్ణోగ్రత పెరిగి మనిషి మనుగడ ప్రశ్నార్థకమవుతుంది. దీనిని రాజమండ్రి గురుకులం విద్యార్థులు కె.వర్షి, సీహెచ్ సోన డెమో చేసి చూపించారు.



ఉపద్రవాలను తెలుసుకోవచ్చు ..

కృష్ణాజిల్లా బల్లిపర్రుకు చెందిన కె. మీనాక్షి దీనిని ఆవిష్కరించింది. ఎంత అభివృద్ధి చెందిన, చెందని దేశాల్లో అయినా వరదల వల్ల తీవ్రనష్టం వస్తోంది. ఈ కారణంగా ఆస్తి నష్టం, ప్రాణనష్టం సంభవించి మనిషి జీవితం అతలాకుతలం అవుతోంది. తాజాగా విజయవాడను ముంచెత్తిన వరదల కారణంగా ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించారు. ముందుగా వాటర్ లెవెల్ పెరుగుతుంటే ఈ టెక్నాలజీ ప్రజలను అప్రమత్తం చేస్తుంది. డామ్‌లు, రిజర్వాయర్ల వద్ద ఈ సెన్సార్‌ను అమర్చితే నీటి మట్టం పెరిగినప్పుడు బజర్ మోగి ప్రజలు అప్రమత్తం అవుతారు. ఈప్రాజెక్ట్‌లో కొన్ని ప్రతికూల అంశాలను తెలిపారు. ఒక్కోసారి వైఫై కమ్యూనికేషన్ సిస్టమ్ పనిచేయొచ్చు లేకపోవచ్చు కాబట్టి అలర్ట్ చేయడం సాధ్యం కాకపోవచ్చన్నారు.



పీపుల్ కౌంటింగ్ డివైజ్..

జనగామ జిల్లాలో ఓ షాపింగ్ మాల్‌లో కొన్నాళ్ల క్రితం జరిగిన అగ్నిప్రమాదాన్ని దృష్ట్యా రూపొందిం చినట్టు వట్లూరు గురుకులంకు చెందిన విద్యార్థులు సీహెచ్ నందిని, పి.లీల తెలిపారు. జనాలు రద్దీగా ఉండే ప్రాంతాలైన షాపింగ్ మాల్స్, సినిమాహాల్స్ ఆలయాలు, పాఠశాలలు తదితర ప్రాంతాల్లో ఇది ఉపయోగపడుతుంది. అగ్ని, ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు లోపలకు వెళ్లిన వారు ఎంత మంది ఉన్నారో ఐఆర్ సెన్సార్ ద్వారా కౌంటింగ్ డిస్ప్లేలో చూపుతుంది. దీనివల్ల ఇంకా ఎంత మందిని కాపాడాలో తెలుస్తుంది.



గ్రీన్ ఐఓటీ..

ఈ ప్రాజెక్టును ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట గురుకులంలో తొమ్మిదో తరగతి చదువుతున్న ఎం.కుందన తన టీచర్ డిసోజాతో కలిసి ప్రదర్శించారు. రైతులు తేలిక పద్దతిలో అంటే తన మొబైల్‌ను ఆపరేట్ చేసి వ్యవసాయం చేయడం ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశ్యం. పశువుల, పంటల ఆరోగ్య పరిస్థితిని గుర్తించవచ్చు. ఈ ప్రాజెక్ట్ ద్వారా రైతుల పంటకు నీటి అవసరం తెలుస్తుంది. కొత్త టెక్నిక్ ద్వారా సులభ పద్దతుల్లో రైతు మంచి దిగుబడి సాధించవచ్చని ప్రాజెక్టు ఉద్దేశ్యం. ఎమ్మెల్యే వెంకట్రాజు పరిశీలించారు.



చిత్తం కొద్దీ చినుకులు..

వర్షాధారిత వ్యవసాయ ప్రదేశం ఇది. తుపా న్‌లు, అకాల వర్షాల కారణంగా ఆస్తి, ప్రాణ నష్టం కలుగుతోంది. వెదర్ మేనేజ్‌మెంట్ ద్వారా మనం ప్రకృతి ఉపద్రవాలను అరికట్టవచ్చు. సహజ టెక్నిక్‌లను ఉపయోగించి వర్షాలను అదుపులో ఉంచొచ్చు అనేది ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశ్యం. సముద్రపు ఉష్ణోగ్రత 26.5 కంటే ఎక్కువగా పెరిగితే సైక్లోన్ ఏర్పడుతుంది. ఉష్ణోగ్రతను తగ్గించేందుకు పలు పద్దతులను వాడారు. మనం కోరుకున్నప్పుడు వర్షం పడేలా చేయొచ్చని రాజమహేంద్రవరం గురుకులం విద్యార్థిని సుజన చెబుతున్నారు.

సచివాలయం ఎదుట చెత్త డంప్


జాలిపూడి గ్రామ సచివాలయం ఎదుట చెత్త వేసిన సిబ్బంది

ఏలూరు రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీ పారిశుధ్య కార్మికులకు గత వైసీపీ ప్రభుత్వం జీతాల బకాయి చెల్లించకుండా వారి కడుపుకొట్టింది. కడుపు మండిన కార్మికులు జాలిపూడి సచివాలయం వద్ద చెత్తపోసి మంగళవారం నిరసన తెలిపారు. గోగులమూడి ప్రశాంతి, బళ్ళవరపు రాఘవులు, మరియన్న, వెంకటర మణలకు సుమారు ఐదునెలల బకాయి జీతాలు చెల్లించాల్సి ఉంది. సర్పంచ్, అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడంతో ఆకలి మంటతో చెత్తపోసి తమ నిరసన తెలిపినట్టు ప్రశాంతి తెలిపింది. తప్పనిపరిస్థితిలో సచివాలయం వద్ద చెత్తపార బోస్తే అధికారులు స్పందిస్తారని ఈ ఘటనకు పూనుకున్నట్లు స్పష్టం చేసింది. విషయం తెలుసుకున్న స్థానిక టీడీపీ నాయకులు, ఏలూరు ఎంపీడీవో శ్రీలత అక్కడకు చేరుకుని బకాయి జీతాలు చెల్లించే విధంగా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. పలువురు వార్డు సభ్యులు, టీడీపీ నాయకులు మాట్లాడుతూ పంచాయతీలో నిధులు దారిమళ్ళాయని, గతంలో జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో పారిశుధ్య కార్మికుల జీతాలు ఉన్నాయని ఆరోపించారు. తిరిగి విచారణ చేయాలని ఎంపీడీవోను కోరారు. ఈ ఘటనపై సర్పంచ్ వి.నవ్య స్పందిస్తూ పారిశుధ్య కార్మికురాలు గోగులమూడి ప్రశాంతిని ఎప్పుడో తొలగించామన్నారు. పంచాయతీకి ఆమెకు ఎటువంటి సంబంధం లేదని, ఆమె జీతం కూడా తమకు సంబంధం లేదని తెలిపారు.

విద్యార్థులకు 'కౌశల్' సైన్స్ ప్రతిభాన్వేషణ పోటీలు

ఏలూరు అర్బన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : భారతీయ విజ్ఞాన మండలి, సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే 'కౌశల్-2024' రాష్ట్రస్థాయి సైన్స్ ప్రతిభానేష్వణ పోటీలు నిర్వహిస్తామని పాఠశాల విద్యా కమిషనర్ వి.విజయరామరాజు తెలిపారు. మంగళవారం సంబంధిత పోస్టర్లను విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. వివరాలను కౌశల్ జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్.వెంకటేశ్వరరావు పత్రికలకు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9, 10 తరగతులు చదువుతున్న బాల బాలికలకు క్విజ్, పోస్టర్, రీల్స్ విభాగాల్లో పాఠశాలస్థాయి, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. ఒక్కో పాఠశాలనుంచి 15 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. విద్యార్థులు నవంబరు 15లోగా www.bvmap.org వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ విధానంలో నమోదుచేసుకోవాలని సూచించారు. పాఠశాల స్థాయిలో ఆన్‌లైన్ పరీక్ష నవంబరు 20నుంచి 22 వరకు, జిల్లా స్థాయిలో డిసెంబరు 6న, రాష్ట్రస్థాయిలో డిసెంబరు 30న నిర్వహిస్తామన్నారు. విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రం, జ్ఞాపిక బహుకరిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 81420 35942, 83093 72875 నంబర్లలో సంప్రదించాలని కోరారు. భారతీయ విజ్ఞాన మండలి ప్రతినిధులు పద్మావతి, విజయరత్నబాబు, అరుణ పాల్గొన్నారు.

సంఘం నుంచి పీఎంపీ వైద్యుడి బహిష్కరణ

మొగల్తూరు, అక్టోబరు 29, (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వైద్య సేవలు అందిస్తున్న కాళీపట్నం గ్రామీణ వైద్యుడు కటికరెడ్డి జగన్నాథరావును పీఎంపీ సంఘం నుంచి బహిష్కరిస్తున్నట్టు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కేఎస్‌పీఎన్ ముక్తేశ్వరరావు, సీహెచ్‌వీపీ శ్రీనివాస ప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలందిస్తున్నాడని సంఘానికి ఫిర్యాదు రావడంతో విచారించి నిర్ధారణ కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు వారు తెలిపారు.

క్రైమ్ కార్నర్

యువకుడి అనుమానాస్పద మృతి

కుక్కునూరు, అక్టోబరు 29 : సీతారామనగరం గ్రామానికి చెందిన బొల్లా సంతోష్ (27) అనే యువకుడు మంగళవారం ఉదయం అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. కుక్కునూరు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపిన వివరాలివి.. గ్రామంలో యువకుడు వ్యవసాయం చేస్తుంటాడు. సోమవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. మంగళవారం ఉదయం గ్రామ సమీపంలోని పొలం వద్ద మృతి చెంది ఉన్నాడు. శరీరంపై అక్కడక్కడ గాయాలున్నాయి. పురుగుమందు తాగిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. ఇది హత్యా లేదా ఆత్మహత్య అనే విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఇంట్లో నుంచి అత్తను బయటకి నెట్టి తాళం వేసిన కోడలు

జంగారెడ్డిగూడెం, అక్టోబరు 29, (ఆంధ్రజ్యోతి) : వృద్ధురాలైన తాణంకి వెంకాయమ్మను చిన్న కోడలు, ఆమె కుమారుడు కలిసి బయటకు నెట్టి, సామగ్రిని బయటపెట్టి ఇంటికి తాళం వేసిన ఘటన జంగారెడ్డిగూడెం మండలం నాగులగూడెం గ్రామంలో సోమవారం జరిగింది. బాధితురాలు తాణంకి వెంకాయమ్మ తెలిపిన వివరాలివి.. తనకు ఇద్దరు కుమారులు ఉన్నారని, పెద్ద కుమారుడు ఇంటివద్ద కొంతకాలం ఉన్న తర్వాత ఇంటిని పడగొట్టి వేరే చోట భవనంలో నివాసం ఉంటున్నాడు. చిన్న కుమారుడు మరో ఇంట్లో ఉంటూ ఖాళీగా ఉంటున్న వేరే ఇంట్లో ఉండమని తల్లికి చెప్పగా రెండు నెలలుగా ఉంటుంది. ఈక్రమంలో వెంకాయమ్మకు ఉన్న ఇంటి స్థలాన్ని పెద్ద కుమారుడికి రాసిందనే అనుమానంతో చిన్న కోడలు తన కుమారుడితో కలిసి సోమవారం ఆమె సామగ్రిని బయటపెట్టి వేరే చోటికి వెళ్ళిపొమ్మని చెప్పి ఇంటికి తాళం వేసి వెళ్ళిపోయారు. ఈ విషయం సోషల్ మీడియాలో హల్‌చల్ చేసింది. జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎంవీ రమణ, తహసీల్దార్ కె.స్లీవజోజి, సీఐ కృష్ణబాబు మంగళవారం ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితురాలిని వివరాలు అడిగి తెలుసుకుని ఆమెకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. తల్లిని పట్టించుకోకుండా వదిలేసిన ఇద్దరు కుమారులకు నోటీసులు ఇచ్చి ఆర్డీవో కోర్టుకు హాజరు కావాలని ఆదేశించారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

పెంటపాడు, అక్టోబరు 29 :రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలివి.. గణపవరం మండలం చిలకంపాడుకు చెందిన పొట్నూరి చిన్నయ్య(45) పని నిమిత్తం ఈనెల 28న పెంటపాడు మండ లం ముదునూరు మోటార్‌సైకిల్‌పై వస్తుండంగా ముదునూరు సమీపంలో ఉన్న అరుంధతి పేట వద్ద ఎదురుగా వస్తున్న మరో మోటార్‌సైకిల్ అతడిని ఢీ కొట్టింది. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయమైన చిన్నయ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారు జామున మృతి చెందాడు. ఈ మేరకు ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేశామని హెచ్‌సీ బాబూరావు తెలిపారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

అత్తిలి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : అత్తిలి మండలం శివాపురంలో విద్యుదాఘాతంతో గండికోట సాయిబాబా(28)అనే వ్యక్తి మృతి చెంది నట్టు అత్తిలి ఎస్‌ఐ పి.ప్రేమరాజు తెలిపారు. ఆచంట మండలం కొడమంచిలికి చెందిన సాయిబాబా శివాపురంలో రోడ్డు పనుల నిమిత్తం వచ్చాడు. కాంక్రీట్‌తో వచ్చిన లారీ దిగుమతి చేస్తుండగా పైన ఉన్న విద్యుత్ వైర్లు లారీ పైభాగానికి తగిలి షాక్ కొట్టడంతో ఆసుపత్రికి తరలించగా సోమవారం రాత్రి మృతి చెందాడు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

భార్యను గాయపర్చిన భర్త

పాలకోడేరు, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): వృద్ధురాలైన భార్యపై అనుమానంతో భర్త గాయపరిచిన ఘటన మొగల్లులో మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన చెదలవాడ గంగన్న, భార్య సుశీల ఇద్దరూ వృద్ధులే. వీరు కూలిపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో భర్త గంగన్నకు భార్య సుశీలపై కొన్ని రోజులుగా అనుమానం రేకెత్తింది. ఆ కోపంలో మంగళవారం భార్యను కొట్టడంతో గాయపడింది. కుటుంబసభ్యులు ఆమెను విజయవాడ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్థులు తెలిపారు. దీనిపై పాలకోడేరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో ఇద్దరి అరెస్ట్

మొగల్తూరు, అక్టోబరు 29, (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఉన్న ఇద్దరు వ్యక్తుల మధ్య వివాదం తలెత్తడంతో ఓ వ్యక్తిపై హత్యకు పాల్పడిన కేసులో ఇద్దరిని అరెస్ట్ చేశామని ఎస్‌ఐ జి.వాసు మంగళవారం తెలిపారు. మండలంలోని మోడి గ్రామానికి చెందిన మారెళ్ళ రాంబాబు (48) శనివారం రాత్రి మద్యం సేవించేందుకు ముత్యాలపల్లికి వెళ్ళాడు. మద్యం సేవించి వస్తుండగా మోడి సెంటర్‌లో రామాలయ పునఃనిర్మాణ సమావేశం జరుగుతోంది. ఇదే సమయంలో అక్కడికి వచ్చిన రాం బాబుకు అదే గ్రామానికి చెందిన జడ్డు నాయుడు, మొగల్తూరు పంచాయతీ కొత్తకాయలతిప్ప గ్రామానికి చెందిన ఉంగరాల వీరన్న మధ్య వివాదం నెలకొంది. ఆవేశానికి గురైన నాయుడు, వీరన్న రాంబాబును కొట్టడంతో గాయాలపాలై మృతి చెందాడు. మృతుడి భార్య వెంకట కుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు. విచారణలో నాయుడు, వీరన్నలే కొట్టడంతో రాంబాబు మృతి చెందినట్టు తేలిందన్నారు. మంగళవారం గ్రామంలోని వారి ఇంటి వద్ద అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్టు ఎస్‌ఐ తెలిపారు.

వైద్యం నిర్లక్ష్యం వల్లే తల్లీబిడ్డ మృతి

- ప్రైవేటు ఆసుపత్రి వద్ద బంధువుల ఆందోళన

చింతలపూడి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : వైద్యం నిర్లక్ష్యం వల్ల తల్లీబిడ్డ మృతి చెందారని ఆరోపిస్తూ స్థానిక సాయిస్ఫూర్తి ప్రైవేటు ఆసుపత్రి వద్ద తల్లి మృత దేహంతో మంగళవారం బంధువులు ఆందోళన జరిపారు. బంధువులు తెలిపిన వివరాలివి.. వెంకటాపురానికి చెందిన కోడూరి పరిమళ కిరణ్ గర్భం దాల్చినప్పటి నుంచి ఇదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ప్రసవం కోసం ఈనెల 26న ఆసుపత్రిలో చేరారు. 27వ తేదీ అర్ధరాత్రి ప్రసవం నొప్పులు వచ్చినప్పుడు వైద్యులు లేకుండా నర్సులే ప్రసవం జరిపారని, పుట్టిన బిడ్డ కొద్దిసేపటి తరువాత మృతి చెందినట్టు చెప్పారు. పరిమళకు అధిక రక్తస్రావం కావడంతో విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం ఆమె మృతి చెందింది. బంధువులు ఆగ్రహంతో ఆమె మృతదేహంతో ఆసుపత్రి వద్ద ఆందోళన చేశారు. చింతలపూడి సీఐ రవీంద్ర ఆసుపత్రి వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించి వివరాలు తెలుసుకున్నారు. మంగళవారం ఉదయం ఈ ఘటనపై డీఎంహెచ్‌వో డాక్టర్ శర్మిష్ఠ విచారణ జరిపారు. విచారణ నివేదికను కలెక్టర్‌కు అందజేస్తానని, తదుపరి చర్యలు ఉంటాయన్నారు. ఆసుపత్రి వద్ద మంగళవారం రాత్రి వరకు బంధువుల ఆందోళన కొనసాగుతూనే ఉంది.

అనధికారికంగా బాణసంచా అమ్ముతున్న ఇద్దరి అరెస్టు

తాడేపల్లిగూడెం రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లిగూడెం ఫ్రూట్స్ మార్కెట్‌లో ఎలాంటి అనుమతి లేకుండా బాణ సంచా విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.1.20 లక్షల విలువ చేసే మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్టు సీఐ సుబ్రహ్మణ్యం మంగళవారం తెలిపారు. బాణసంచా అనధికారికంగా ప్యాకింగ్ చేసి ప్యాకేజ్‌గా అందించేందుకు సిద్ధం చేసిన సరుకును స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు.

సారా తయారీ కేంద్రంపై దాడి

ఇద్దరి అరెస్ట్

ద్వారకాతిరుమల, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఐఎస్ జగన్నాథపురంలో సారా తయారీ కేంద్రాలపై అధికారులు దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన మటపర్తి అన్నవరం, రామాంజనేయులును అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద వున్న 800 లీటర్ల బెల్లపు ఊటను స్వాధీనం చేసుకున్నట్టు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ బి. సత్యనారాయణ తెలిపారు. వారిని అరెస్ట్ చేసి భీమడోలు కోర్టు ముందు హాజరుపర్చారు.

- బెల్ట్ షాపుల నిర్మూలనకు భీమడోలు సర్కిల్ పరిధిలోని పలు గ్రామాల్లో దాడులు చేసి ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేశామని ఎస్‌ఐ కె.ఎండి. ఆరిఫ్ తెలిపారు.

సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ఆకివీడు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : మోటారుసైకిల్‌పై నాటుసారా తీసుకెళ్ళుతున్న ఓ వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. కృష్ణా జిల్లా కృత్తివేణు మండలం, పోడు గ్రామానికి చెందిన బొర్రా నాగబాబు మంగళవారం మోటారుసైకిల్‌పై పది లీటర్ల సారా తీసుకెళ్ళుతుండగా ఉప్పుటేరు వంతెన వద్ద ఎక్సైజ్ సీఐ మర్రి శ్రీనివాస్, ఎస్‌ఐ వి.కరుణప్రియ అరెస్టు చేశారు. మోటారు సైకిల్, సారా స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. భీమవరం కోర్టుకు పంపించగా రిమాండ్ విధించి ఏలూరు సబ్ జైలుకు తరలించారన్నారు.

భావితరాలకు విద్యా ఫలాలు అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దిపాటి

ద్వారకాతిరుమల, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): భావితరాలకు విద్యా ఫలాలు అందాలంటే సమూల మార్పులు చేసి చదువును కళకు అనుసంధానం చేయాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు అన్నారు. ద్వారకాతిరుమల గురుకులంలో మంగళవారం జరిగిన విజ్ఞాన ప్రదర్శనను ఆయన తిలకించారు. తన మొదటి జీతం రూ.లక్ష తాను చదివిన ఆరుగొలను గురుకులంకు అందించానన్నారు. ద్వారకాతిరుమల, గోపాలపురం గురుకులాల అభివృద్ధి నిమిత్తం చెరో రూ.లక్ష చొప్పున అం దిస్తున్నట్టు ప్రకటించారు. నేతలు ఎల్.సత్యనా రాయణ, ఎం.శ్రీనివాసరావు, లక్ష్మీరమణి, ఎం.రాము, పి.గాంధీ, ఎ.దాలయ్య జడ్పీటీసీ శామ్యూల్, సర్పంచ్ సావిత్రి, తదితరుల పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

జంగారెడ్డిగూడెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పట్టభద్రులు నవంబర్ ఆరో తేదీలోపు గ్రాడ్యు యేట్ ఎమ్మెల్సీ ఓటుకు దరఖాస్తు చేసుకోవాలని చింతల పూడి ఎమ్మెల్యే సొంగాకుమార్ తెలిపారు. స్థానిక ఆలపాటి గంగాభవాని కల్యాణ మండపంలో మంగళవారం గ్రాడ్యుయేట్ ఓటు నమోదుపై నిర్వహించిన అవగా హన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఓటు దర ఖాస్తులు తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని, ఆన్ లైన్‌లోను, ఆఫ్‌లైన్‌లోనూ దరఖాస్తు చేసుకోవచ్చ ని సూచించారు. తహసీల్దార్ కె.స్లీవజోజి, మున్సి పల్ కమిషనర్ కేవీ రమణ, ఎంఈవో-2 రాములు, అధికారులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డి.శ్యామ్ చంద్రశేషు, పట్టణ అధ్యక్షుడు ఆర్.కృష్ణ, మండల అధ్యక్షుడు ఎస్.సత్యనారాయణ, సీనియ ర్ నాయకులు ఎం.లక్ష్మణరావు, ఎస్.రామచం ద్రరాజు, టి.రాము, సూర్యశ్రీనివాస్ పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థుల ప్రతిభ

పెదవేగి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఫ్యూచర్ ఆన్ 2024లో పెదవేగి గురుకుల బాలుర విద్యాలయం విద్యార్థులు గణితంలో ద్వితీయ స్థానం సాధించి ప్రతిభ కనబర్చారని ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ ఆధ్వర్యంలో పెదపాడు మండలం వట్లూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల విద్యాలయంలో ఈ నెల 24న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ జరిగింది. ఈ పోటీల్లో గణితంలో తమ పదో తరగతి విద్యార్థులు ఎన్.విజయ్‌బాబు, సీహెచ్ఎస్ఎన్ మణికంఠ ప్రదర్శించిన థేల్స్ థీరమ్ వర్కింగ్ మోడల్ అంశానికి ద్వితీయస్థానం లభించిందని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల తోపాటు గైడ్ ఉపాధ్యాయుడు సర్వేశ్వరరావును ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.



దాసాంజనేయునికి కరెన్సీతో అలంకరణ

ఏలూరు కార్పొరేషన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : నరసింహారావుపేటలోని దాసాంజనేయస్వామికి మంగళవారం రూ.లక్ష నగదుతో అలంకరించారు. వివిధ రకాల పండ్లను నివేదనగా సమర్పించారు. భక్తులు స్వామివారికి తమలపాకులు, సింధూరంతో అర్చనలు జరిపారు.

మెరుగైన సమాజానికి తోడ్పడాలి



ప్ల కార్డులతో బ్యాంకు సిబ్బంది

ఏలూరు రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మెరుగైన సమాజ నిర్మాణానికి అందరూ తోడ్పడాలని చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజరు యు.శ్రీదేవి అన్నారు. బ్యాంకు ఏలూరు శాఖ ఆధ్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతినగర్‌లోని పీపల్ ఉడ్స్ గ్లోబల్ స్కూల్లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందచేశారు. బ్యాంకు విజిలెన్స్ అధికారులు ఇ.రాంబాబు, ఎస్.విజయ్‌కుమార్, పాఠశాల ఛైర్మన్ వై.నాగేంద్రశ్రీనివాస్, ప్రిన్సిపాల్ మాధవ్, ఏలూరు బ్యాంకు బ్రాంచి మేనేజరు ఎం.హైందవి, రీజనల్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తొలుత ర్యాలీ నిర్వహించారు.

సమాజ సేవ అభినందనీయం : ఎమ్మెల్యే చంటి



బెడ్‌లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య

ఏలూరు క్రైం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : సమాజ సేవ చేసే యాక్టు సంస్థ కార్యక్రమాలు అభినందనీయమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) అన్నారు. ఏలూరులోని జిల్లా సర్వజన ఆస్పత్రికి రోగులకు పడకలు సమకూర్చాలని బడేటి చంటి యాక్టు యాజమాన్యం దృష్టికి తీసుకురాగా తక్షణం స్పందించి యాక్టు డిజిటల్ ఎంటర్ టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున 125 పడకలను అందించారు. ఏలూరులో మంగళవారం ఉదయం ప్రభుత్వాస్పత్రిలో ఈ బెడ్‌లను ఆస్పత్రి అధికారులకు ఎమ్మెల్యే చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబుతో కలిసి అందించారు. రూ.15 లక్షల విలువైన 25 ఎమర్జెన్సీ బెడ్లు, వంద సాధారణ బెడ్‌లను అందజేశారు. యాక్టు ఆపరేషన్స్ హెడ్ టీవీ సుబ్బారావు, కో ఆప్షన్ సభ్యులు సీహెచ్ వెంకటరత్నం, ఎస్ఎంఆర్ పెదబాబు, నాయకులు సి.నిరంజన్, బి.కిషోర్, టి.రాజేష్, ప్రభుత్వాస్పత్రి ఆర్ఎంవో డాక్టర్ సీహెచ్‌డీ కుమార్, ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ పి.శ్రీనివాసరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జునరాజు, యాక్టు సంస్థ జీఎం సీతారామరావు, యాక్టు సీనియర్ మేనేజర్ పి.కిషోర్‌కుమార్, యాక్టు మేనేజింగ్ డైరెక్టర్ ఎం.పృధ్వీరాజ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.50 వేల సాయం

ఏలూరు రూరల్ : ఇటీవల ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ ఏలూరు విచ్చేసిన సందర్భంగా ఏలూరు సమీపంలోని మల్కాపురం ఆశ్రమం ఆస్పత్రి కూడలి వద్ద ఫ్లెక్సీలు కడుతూ విద్యుత్‌షాక్‌కు గురై ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కుమ్మరిరేవుకు చెందిన టీడీపీ కార్యకర్త తోటా గంగాధర్‌రావును ఎమ్మెల్యే బడేటి చంటి పరామర్శించారు. సొంత నిధులు రూ.50 వేలు అందజేసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కోఆప్షన్ సభ్యుడు సీహెచ్.వెంకటరత్నం, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఏలూరు రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం తాటికూ రు గొమ్ము పంచాయతీ జగన్నాథపురం గ్రామా నికి చెందిన పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు 140 మందిని ఇంటి స్ట్రెక్చర్ వాల్యూ లిస్టులో చేర్చాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో గ్రామస్తులు కలెక్టరేట్ వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఆ గ్రామానికి చెందిన పోలవరం నిర్వాసితులు 335 మందికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీకి అవార్డు ఇచ్చి ఉన్నారని, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.ప్రభాకర్, ఏలూరు జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణచైతన్య పేర్కొన్నారు. 140 కుటుంబాలను అధికారులు ఇంటి స్ట్రక్చర్ వాల్యూ లిస్టులో నుంచి తొలగించారని ఆరోపించారు. వారిని ఇంటిస్ట్రెక్చర్ తిరిగి చేర్చకుంటే సీపీఐ పోరాడుతుందని హెచ్చరించారు. సీపీఐ, పోలవరం నియోజకవర్గ కార్యదర్శి కె.బారయ్య మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.వెంకటేశ్వరరావు, యు.హేమశంకర్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్య గణనపై శిక్షణ

ఏలూరు అర్బన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : నైపుణ్య గణనపై స్థానిక డీపీఆర్‌సీ భవనంలో మంగళవారం జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ మండలం, మున్సిపాల్టీ నుంచి ఇద్దరు చొప్పున గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు మాస్టర్ ట్రైనీలు శిక్షణనిచ్చారు. నైపుణ్య గణన ద్వారా ప్రభుత్వం అన్నిరకాల విధానపరమైన నిర్ణయాలకు ప్రామాణికంగా తీసుకుంటుందని, సర్వేను జాగ్రత్తగా చేయాలని డీఆర్‌డీఏ పీడీ విజయరాజు, జడ్పీ సీఈవో సుబ్బారావు సూచించారు. జిల్లా స్థాయి శిక్షణను పొందినవారు మండల స్థాయిలో సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చి, సర్వేను ప్రారంభించాలన్నారు. సర్వేపై జిల్లా, మండల అధికారులు పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. ఏపీఎస్ఎస్‌డీసీ ఇన్‌చార్జి జిల్లా అధికారి వి.కిషోర్, జిల్లా ఉపాధి అధికారి మధుభూషణ్, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

బాణసంచా దుకాణాలు తనిఖీ

భీమడోలు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : బాణసంచా విక్రయాల సమయంలో వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని భీమడోలు సీఐ విల్సన్ అన్నారు. భీమడోలు, గుండుగొలను, పూళ్లలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలను ఎస్ఐ సుధాకర్‌తో కలిసి మంగళవారంసీఐ తనిఖీ చేశారు. ఏఎస్ఐ చలపతిరావు, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

- పెదపాడు లైసెన్సు వున్న వ్యాపారస్తులు మాత్రమే నిబంధనలు, జాగ్రత్తలు పాటిస్తూ బాణసంచా అమ్మకాలు నిర్వహించాలని ఎస్సై కె.శారదసతీష్ తెలిపారు. లైసెన్స్ పొందిన దుకాణాల ఏర్పాటును మంగళవారం పరిశీలించి వారికి సూచనలు చేశారు.

ఇళ్ల నిర్మాణం పూర్తి చేయండి

ఏలూరు రూరల్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టు ఆర్అండ్ఆర్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని సంబంధిత నిర్మాణ ఎగ్జిక్యూటివ్ ఏజన్సీలకు జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీవో పి.ధాత్రిరెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం ఆర్అండ్ఆర్ కాలనీలో ఇళ్ల నిర్మాణం, ఇతర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ ఆర్అండ్ఆర్ ప్యాకేజికి సంబంధించి పెండింగ్ గ్రీవెన్స్‌లను పరిష్కరించాలని తహసీల్దార్‌లను ఆదేశించారు. కొవ్వూరు, ఏలూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ త్వరితగతిన భూనష్ట పరిహారం బిల్లులను పూర్తిచేయాలని ఆదేశించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం.ముక్కంటి, ఆర్‌వీ రమణానాయక్, ఐటీడీఏ ఏపీవో నాయుడు, ఆయాశాఖల తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు

ఏలూరు క్రైం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : దివాలీతో మై భారత్ కార్యక్రమంలో భాగంగా నగరంలో జిల్లా నెహ్రూ కేంద్ర ఆధ్వర్యంలో మంగళవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత ఏలూరు ప్రభుత్వాస్పత్రి వద్ద రోగులకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రజలకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించే నిమిత్తం భారీ ర్యాలీని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, మేయర్ నూర్జహాన్ ప్రారంభించారు. సెయింట్ థెరిస్సా డిగ్రీ కళాశాల (సెయింట్ ఆన్స్) విద్యార్థులు, ఆదిత్య డిగ్రీ కాలేజీ విద్యార్థులు, నెహ్రూ కేంద్ర వలంటీర్లు పాల్గొన్నారు.

ట్యాంకర్ నుంచి పెట్రోల్ చోరీ


దెందులూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఇండియాన్ ఆయిల్‌ను లారీ ట్యాంకర్ నుంచి పెట్రోల్ చోరీకి డ్రైవర్, క్లీన ర్ పాల్పడారు. వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడ సమీ పంలోని కొండపల్లి ఇండియాన్ అయిల్ కంపెనీ నుంచి బం కులకు పెట్రోల్ సరఫరా చేసేందుకు లారీని తీసుకుని భీమడోలు మండలం అగడాలలంక బంకుకు పెట్రోల్‌ను తీసుకుని వెళ్త మార్గ మధ్యన దెందులూరు పాత వ్యవసా య మార్కెట్ చెక్ పోస్టు సమీపంలోని సర్వీసు రోడ్డులో లారీ ని ఆపి ట్యాంకర్‌లో నుంచి పెట్రోల్ తీస్తున్నారు. అదే సమయంలో అటుగా వస్తు న్న దెందులూరు మాజీ సహకార బ్యాంకు అధ్యక్షుడు, ఇండియాన్ పెట్రోల్ బంకు నిర్వా హకుడు లారీ ఆగిందని చూడడంతో లారీలో పెట్రోల్ దొంగతనం చేయడంతో చూశారు. వెంటనే ఇండియాన్ పెట్రోల్ కంపెనీ ప్రతిని ధులకు ఫోన్‌లో సమచారమిచ్చారు. దీంతో కంపెనీప్రతినిధులు లారీ ట్యాంకర్‌లో నుంచి 45 లీటర్ల దొంగిలించా రని గుర్తించి పోలీ సుల కు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు డ్రైవర్, క్లీనర్‌ని అదుపులోకి తీసుకున్నారు.

ఎక్సైజ్ దాడులు.... ఇద్దరు అరెస్టు

ఏలూరు క్రైం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ.ఆవులయ్య ఆదేశాల మేరకు స్పెషల్ స్క్వాడ్ మంగళవారం భీమడోలు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురం గ్రామ పరిధిలో అదే గ్రామానికి చెందిన మటపర్తి అన్నవరం, మటపర్తి రామాంజనేయులు కలిసి సారా బట్టీ ఏర్పాటు చేసి సారా కాస్తున్నారు. స్పెషల్ స్క్వాడ్ ఇన్‌చార్జి భీమడోలు ఎక్సైజ్ సీఐ వి.సత్యనారాయణ, ఎస్ఐ ఆరీఫ్, హెడ్‌కానిస్టేబుళ్ళు సింహాద్రి, నతానియేలు, కానిస్టేబుళ్ళు శివకృష్ణ, వెంకట లక్ష్మి కలిసి సారా బట్టీపై దాడి చేశారు. అక్కడ అన్నవరం రామాంజనేయులను అరెస్టు చేశారు. 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. ఈ దాడులు జిల్లా వ్యాప్తంగా కొనసాగిస్తామని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ ఆవులయ్య తెలిపారు.

ప్రకృతి సాగుపై రైతులు ఆసక్తి చూపాలి

పెదపాడు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : రైతులు ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలని మండల వ్యవసాయాధికారి వి.ప్రదీప్‌కుమార్ తెలిపారు. పెదపాడు మండలం కొణికి, నాయుడుగూడెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పంటలను ఆశించే చీడపీడలు, నివారణ, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. పశువైద్యాధికారిణి డాక్టరు సంధ్యవాణీశ్రీ పశువులకు అందించే టీకాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అక్కినేని వంశీకృష్ణ పాల్గొన్నారు.
















































ఓటర్ల ముసాయిదా జాబితా

వచ్చే నెల నుంచి కొత్త ఓటర్ల నమోదు అభ్యంతరాలు
డిసెంబరు 24లోపే పరిష్కారం
జనవరి 6న తుది ప్రచురణ

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

ఓటర్ల ముసాయిదా జాబితాను మంగళవారం జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి విడుదల చేశారు. 2025 జనవరి నాటికి 18 ఏళ్ళు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కలెక్టరేట్‌లో ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిధులతో సమావేశమయ్యారు. మూడు నెలల క్రితమే ఎన్నికలు జరిగిన నాటికి, తాజాగా ముసాయిదా ప్రకటించిన నాటికి ఓటర్ల పెరుగుదల అత్యంత స్వల్పంగా నమోదైంది. ఈ మూడు మాసాల వ్యవధిలో పెరిగిన ఓటర్ల సంఖ్య 1006గా ఉంది. అలాగే పురుషులు, మహిళా ఓటర్లలో పెరుగుదల అత్యల్పమే. ఏలూరు జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 16 లక్షల 38 వేల 436గా నమోదైంది. పురుష ఓటర్లు గతంలో 7 లక్షల 99 వేల 241 ఉండగా తాజా ముసాయిదాలో ఈ సంఖ్య 7 లక్షల 99 వేల 781గా నమోదు కాగా మొత్తం మీద 540 మంది పెరిగారు. మహిళా ఓటర్లు గతంలో 8 లక్షల 38 వేల 063గా ఉండగా, ఇప్పుడు 8 లక్షల 38 వేల 5431 నమోదవగా 468 మంది ఓటర్లు పెరిగారు. ఓటర్ల సవరణపై నెల రోజులపాటు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరిస్తా మని, గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలు బీఎల్‌వోలను నియమించు కోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు. బూత్ స్థాయిలో నవంబర్ నెలలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన శని, ఆదివారాల్లో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తారని, బీఎల్‌వోలు బూత్ వద్దే క్లెయిమ్‌లను, అభ్యంతరాలను స్వీకరి స్తారన్నారు. సమావేశంలో డీఆర్‌వో బి.విశ్వేశ్వరరావు, నెర్సు బాలరాజు (బీజేపీ), ఎస్.బాబూ ప్రసాద్ (కాంగ్రెస్), ప్రసాద్ (సీపీఐఎం), సిర్రా భరత్, డి.రత్నబాబు (బీఎస్పీ), బాలానందం, అచ్యుతబాబు, టి.విష్ణు (టీడీపీ), ఎ.రవి, పి.ఆది శేషు (సీపీఎం) పాల్గొన్నారు.

పశ్చిమలో 14.71 లక్షల మంది..

భీమవరం టౌన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితాను వచ్చే ఏడాది జనవరి 1వ తేదీ నాటికి పూర్తిస్థాయి ఓటర్ల జాబితా ప్రకటించనున్నది. అందులో భాగంగా మన జిల్లాకు సంబంధించిన డ్రాఫ్టును మంగళవారం విడుదల చేశారు. 29వ తేదీ నుంచి వచ్చేనెల 28 వతేదీవరకు అభ్యంతరాలకు దరఖాస్తులను అందించవచ్చు. ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేసుకునే అవకాశం ఉంది. వచ్చేనెల 9, 10, 23,24 తేదీల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి వచ్చిన దరఖాస్తులను డిసెంబరు 24వ తేదీ నాటికి పరిష్కరిస్తారు. వచ్చే ఏడాది జనవరి 1న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు. 6న పూర్తిస్థాయి ఓటర్ల జాబితా విడుదల చేస్తారు. దీని ప్రకారం జిల్లాలో 14 లక్షల 71 వేల 189 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 7 లక్షల 20 వేల 781 మంది ఉండగా మహిళలు 7 లక్షల 50 వేల 329 మంది ఉన్నారు. థర్డ్ జండర్స్ 79 మంది ఉన్నారు.

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	థర్డ్ జెండర్	మొత్తం ఓటర్లు
ఉంగుటూరు	1,01,545	1,04,930	06	2,06,531
దెందులూరు	1,09,286	1,15,388	08	2,24,682
ఏలూరు	1,12,308	1,22,714	46	2,35,068
పోలవరం	1,22,959	1,31,372	09	2,54,340
చింతలపూడి	1,34,294	1,38,778	40	2,73,112
నూజివీడు	1,18,063	1,20,863	10	2,38,936
కైకలూరు	1,01,276	1,04,486	05	2,05,767
మొత్తం	**7,99,781**	**8,38,531**	**124**	**16,38,436**
ఆచంట	88,730	91,020	4	1,79,754
పాలకొల్లు	95,819	99,362	8	1,95,189
నరసాపురం	84780	85,916	---	1,70,696
భీమవరం	1,22,569	1,30,002	50	2,52,621
ఉండి	1,10,209	1,14,583	2	2,24,794
తణుకు	1,14,285	1,19,944	5	2,34,234
టీపీ గూడెం	1,04,389	1,09,502	10	2,13,901
మొత్తం	**7,20,781**	**7,50,329**	**79**	**14,71,189**


ఆక్వా యూనివర్సిటీ భవనం

ఆక్వా వర్సిటీలో రెండు విడతల కౌన్సెలింగ్ పూర్తి

- 30 మంది చేరిక, మొదలైన తరగతులు
- నవంబరు మొదటివారంలో మూడో కౌన్సెలింగ్

నరసాపురం, అక్టోబరు29 (ఆంధ్రజ్యోతి): ఆక్వా యూనివర్సిటీలో మొదటి ఏడాది ప్రవేశాల్లో భాగంగా ఇప్పటివరకు రెండు విడతల కౌన్సెలింగ్ పూర్తయింది. 60 సీట్లకు గాను 30 సీట్లు భర్తీ అయ్యాయి. నవంబరు 1,2 తేదీల్లో మూడో విడత కౌన్సెలింగ్‌ను పూర్తి చేయనున్నారు. ఆక్వాకు సంబంధించిన డిగ్రీ మొదటి ఏడాదిలో చేరికకు 150 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్‌లో బైపీసీ చదివి ఏపీఈఏపీ ర్యాంకులు సాధించిన విద్యార్థులకే ర్యాంకుల ఆధారంగా సీట్లు కేటాయిస్తారు. 2022లో అప్పటి సీఎం జగన్ ఈ కాలేజీకి శంకుస్థాపన చేయగా.. గత ఏడాది అప్పటి మత్స్యశాఖామంత్రులు సిదిరి అప్పలరాజు మండలంలోని లక్ష్మణేశ్వ రం గ్రామంలో తాత్కాలి కంగా ఏర్పా టు చేసిన తరగతుల్ని ప్రారంభించారు. ఇప్పటికే ఒక ఏడాది పూర్తయింది. రెండో బ్యాచ్ ఈ ఏడాది అడ్మిషన్లు తీసుకుంది. మొత్తం నాలుగేళ్ల కోర్సు చదివితే డిగ్రీ పూర్తి చేసినట్టు అవుతుంది.

అరకొర వసతులతో..

రెండేళ్ల క్రితం భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసినప్పటికీ పనులు మాత్రం జరగలేదు. నరసాపురం మండలంలోని తుఫాన్ భవనంలోనే తాత్కాలిక తరగతులు నిర్వహిస్తున్నారు. ఆ భవనాన్ని కాలేజీగా తీర్చిదిద్దారు. ఈ ఏడాది అదనంగా మరో తరగతి పెరగడంతో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తాయి. ల్యాబ్‌లు కూడా లేవు. మరో చోటకు తరలించాలని ప్రయత్నిస్తున్నారు. మండలంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కాలేజీ తాత్కాలికంగా తరగతులు నిర్వహించేందుకు అంగీకరించింది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదించారు. ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలు రాలేదు. ప్రభుత్వ నిర్ణయాన్ని బట్టి తరగతుల్ని ఏర్పాటు చేస్తామని కాలేజీ డీన్ నీరజ తెలిపారు.

మరో రెండేళ్లలో పీజీ ప్రారంభం

ప్రస్తుతం యూనివర్సిటీ అయినప్పటికీ పీజీ లేదు. మరో రెండేళ్ళల్లో పీజీ ప్రారంభమవు తుంది. అంటే ఆ కాలేజీలో మొదటి ఏడాది పూర్తి చేసిన విద్యార్థులు నాల్గో సంవత్సరం డిగ్రీ పూర్తికాగానే పీజీకి అర్హులవుతారు. అప్పటి వరకు యూనివర్సిటీ కాలేజీగానే కొనసాగు తుంది. ఇప్పటివరకు ఆక్వాకు సంబంధించి డిగ్రీ కోర్సులే ఉన్నాయి. అవి కూడా కావలి, బాపట్ల, నరసాపురంలోనే ఉన్నాయి. ఈ కాలేజీల్లో డిగ్రీ పూర్తి చేసినవారంతా మరో రెండేళ్ల తరువాత ఈ యూనివర్సిటీలో చేరేందుకు అవకాశం ఉంటుంది. అప్పటిలోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

వైద్యం నిర్లక్ష్యం వల్లే తల్లీబిడ్డ మృతి

- ప్రైవేటు ఆసుపత్రి వద్ద బంధువుల ఆందోళన

చింతలపూడి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : వైద్యం నిర్లక్ష్యం వల్ల తల్లీబిడ్డ మృతి చెందారని ఆరోపిస్తూ స్థానిక సాయిస్ఫూర్తి ప్రైవేటు ఆసుపత్రి వద్ద తల్లి మృత దేహంతో మంగళవారం బంధువులు ఆందోళన జరిపారు. బంధువులు తెలిపిన వివరాలివి.. వెంకటాపురానికి చెందిన కోడూరి పరిమళ కిరణ్ గర్భం దాల్చినప్పటి నుంచి ఇదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ప్రసవం కోసం ఈనెల 26న ఆసుపత్రిలో చేరారు. 27వ తేదీ అర్ధరాత్రి ప్రసవం నొప్పులు వచ్చినప్పుడు వైద్యులు లేకుండా నర్సులే ప్రసవం జరిపారని, పుట్టిన బిడ్డ కొద్దిసేపటి తరువాత మృతి చెందినట్టు చెప్పారు. పరిమళకు అధిక రక్తస్రావం కావడంతో విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం ఆమె మృతి చెందింది. బంధువులు ఆగ్రహంతో ఆమె మృతదేహంతో ఆసుపత్రి వద్ద ఆందోళన చేశారు. చింతలపూడి సీఐ రవీంద్ర ఆసుపత్రి వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించి వివరాలు తెలుసుకున్నారు. మంగళవారం ఉదయం ఈ ఘటనపై డీఎంహెచ్‌వో డాక్టర్ శర్మిష్ట విచారణ జరిపారు. విచారణ నివేదికను కలెక్టర్‌కు అందజేస్తానని, తదుపరి చర్యలు ఉంటాయన్నారు. ఆసుపత్రి వద్ద మంగళవారం రాత్రి వరకు బంధువుల ఆందోళన కొనసాగుతూనే ఉంది.

ఇంటి నుంచి అత్తను బయటకు నెట్టి..

తాళం వేసిన కోడలు

జంగారెడ్డిగూడెం, అక్టోబరు 29, (ఆంధ్రజ్యోతి) : వృద్ధురాలైన తాణంకి వెంకాయమ్మను చిన్న కోడలు, ఆమె కుమారుడు కలిసి బయటకు నెట్టి, సామగ్రిని బయటపెట్టి ఇంటికి తాళం వేసిన ఘటన జంగారెడ్డిగూడెం మండలం నాగులగూడెం గ్రామంలో సోమవారం జరిగింది. బాధితురాలు తాణంకి వెంకాయమ్మ తెలిపిన వివరాలివి.. తనకు ఇద్దరు కుమారులు ఉన్నారని, పెద్ద కుమారుడు ఇంటివద్ద కొంతకాలం ఉన్న తర్వాత ఇంటిని పడగొట్టి వేరే చోట భవనంలో నివాసం ఉంటున్నాడు. చిన్న కుమారుడు మరో ఇంట్లో ఉంటూ ఖాళీగా ఉంటున్న వేరే ఇంట్లో ఉండమని తల్లికి చెప్పగా రెండు నెలలుగా ఉంటుంది. ఈక్రమంలో వెంకాయమ్మకు ఉన్న ఇంటి స్థలాన్ని పెద్ద కుమారుడికి రాసిందనే అనుమానంతో చిన్న కోడలు తన కుమారుడితో కలిసి సోమవారం ఆమె సామగ్రిని బయటపెట్టి వేరే చోటికి వెళ్ళిపొమ్మని చెప్పి ఇంటికి తాళం వేసి వెళ్ళిపోయారు. ఈ విషయం సోషల్ మీడియాలో హల్‌చల్ చేసింది. జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఎంవీ రమణ, తహసీల్దార్ కె.స్లీవజోజి, సీఐ కృష్ణబాబు మంగళవారం ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితురాలిని వివరాలు అడిగి తెలుసుకుని ఆమెకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. తల్లిని పట్టించుకోకుండా వదిలేసిన ఇద్దరు కుమారులకు నోటీసులు ఇచ్చి ఆర్డీవో కోర్టుకు హాజరు కావాలని ఆదేశించారు.

తాగునీటికి కటకట

ఖాళీ బిందెలతో మహిళల ఆందోళన


గోపవరంలో ఖాళీ బిందెలతో ఆందోళన చేస్తున్న మహిళలు

ముసునూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపవరం బీసీకాలనీలో తాగునీటి సమస్యతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి కోసం మంగళవారం మహిళలు రోడ్డెక్కి, ఖాళీ బిందెలతో ఆందోళన చేశారు. సమస్యను పంచాయతీ పాలకులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా వారు నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రోజుల నుంచి కాలనీలో నీరు రావడం లేదని, పట్టించుకున్నా ధుడే లేరని వారు మండిపడ్డారు .ఈ కాలనీకి నీరు అందించేందుకు రెండు బోర్లు ఉన్నాయని, ఒక బోరు ఏడాది క్రితం మరమ్మతుకు గురై నిరుపయోగంగా ఉందని, ప్రస్తుతం పనిచేసే బోరు సైతం పనిచేయక పోవడం, పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో తాగునీటికి ఇబ్బంది ఏర్పడిందని మహిళలు వాపోతున్నారు. తాగునీటితోపాటు ఇతర అవసరాలకు నీరు తేచ్చుకునేందుకు నరకం చూస్తున్నామం టున్నారు. నిరుపయోగంగా ఉన్న బోరు వినియోగంలోకి తీసుకురావడంతోపాటు కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించేలా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మహిళలు కోరారు.

సమస్యను పరిష్కరిస్తాం

గోపవరం బీసీకాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుటామని గోపవరం పంచాయతీ కార్యాదర్శి ఆరేపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. మంచినీటి ట్యాంకు వద్ద ఉన్న వాల్ సమస్యతో కాలనీలో నీటి సమస్య తలెత్తిందన్నారు. వాల్ సమస్యను పరిష్కరించి, నిరుపయోగంగా ఉన్న బోరును సైతం త్వరలో వినియో గంలోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.. ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా కాలనీవాసులకు నీరు అందిస్తున్నామని తెలిపారు.

పైపులైన్ ఏర్పాటుకు చర్యలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కలిదిండి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరుపాడు లాకుల నుంచి పెదలంక వరకు గల గ్రామాలకు గోదావరి నీటితో తాగునీటి చెరువులను పైపులైన్ ద్వారా నింపటానికి చర్యలు తీసుకుంటామని జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజనీర్ ఎస్‌వీవీ.సత్యనారాయణ మంగళవారం తెలిపారు. తాగటానికి గుక్కెడు నీరు కరువు శీర్షికన ఆంధ్రజ్యోతిలో ఈ నెల 25న ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. ఏలూరుపాడు నుంచి పెదలంక వరకు సుమారు 15 కిలోమీటర్ల మేర పైపులైన్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారని జల్ జీవన్ మిషన్ గ్రాంటు ద్వారా 31 పనులకు రూ.11.91 కోట్లు అంచనాతో పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఏలూరుపాడు లాకుల నుంచి పెదలంక గ్రామం వరకు గోదావరి నీటితో తాగునీటి చెరువులను పైపులైన్ ద్వారా నింపటానికి ప్రతిపాదనలు జరుగుతున్నాయన్నారు.

రెవెన్యూ గ్రామసభకు 45 అర్జీలు

కలిదిండి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): అమరావతిలో మంగళవారం నిర్వహించిన భూ రీ సర్వే రెవెన్యూ గ్రామసభకు 45 మంది రైతులు అర్జీలు సమర్పించారని తహసీల్దార్ రామకృష్ణ తెలిపారు. నవంబరు 2 వరకు అర్జీలు స్వీకరిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాళ్ల భోగేశ్వరరావు, తహసీల్దార్ రామకృష్ణ, సర్వేయర్ మహమ్మద్ షమి, వీఆర్వోలు పాల్గొన్నారు.

హాస్టల్ మరమ్మతులకు చర్యలు

మండవల్లి అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మండవల్లి ప్రభుత్వ బీసీ బాలుర వసతిగృహం మరమ్మతుల నిమిత్తం రూ.6.90లక్షలతో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపించినట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి తెలిపారు. ఆర్‌అండ్‌బి శాఖ ఈఈతో ఈ అంచనాలు రూపొందించినట్లు ఆమె తెలిపారు. కైకలూరు ప్రభుత్వ బీసీ బాలుర వసతిగృహం, మైనర్, మేజర్ మరమ్మతుల నిమిత్తం రూ.8.00లక్షల అంచనాలతో ప్రతిపాదనలు పంపామన్నారు. నిధులు వచ్చిన వెంటనే పనులు పూర్తిచేస్తామని నాగరాణి తెలిపారు.

బాణసంచా దుకాణాల పరిశీలన

ముదినేపల్లి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలో బాణసంచా దుకాణాలను ఎస్‌ఐ వీఎస్.వీరభద్రరావు మంగళవారం పరిశీలించారు. ముదినేపల్లి, సింగరాయపాలెంలో బాణసంచా షాపులను ఏర్పాటు చేసే ప్రదేశాలను ఆయన పరిశీలించి నిర్వాహకులకు సూచనలు చేశారు. ప్రమాదాల నివారణకు ముందు జాగ్రత్త ఏర్పాట్లు చేసుకోవాలని ఎస్‌ఐ తెలిపారు. వ్యాపారులు నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

చాట్రాయి, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తగూడెం, జనార్ధనవరంలోని రైతు సేవా కేంద్రాలలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ప్రారంభించారు. సర్పంచ్ వెంటేశ్వరరావు, నాయకులు వి.నాగేశ్వరరావు, చంద్రకళ, సుబ్రహ్మణ్యం, పి.నాగేశ్వరరావు రైతులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

ముసునూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి కోకో పోటీలకు ముసునూరు జడ్పీ పాఠశాల విద్యార్థిని తొమ్మంద్రు ప్రసన్న కుమారి ఎంపికైనట్లు హెచ్‌ఎం ఎ.సునీల తెలిపారు. గుడివాడ పొట్టిశ్రీరాములు మున్సిపాల్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా కోకో పోటీల్లో అండర్-14 విభాగంలో ప్రసన్నకుమారి ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైనట్లు పీడీ ఆలీఖాన్ తెలిపారు. బాలికను పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

నూజివీడు టౌన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): సమగ్ర, పారదర్శకతను ప్రోత్సహించటంలో విద్యార్థుల పాత్ర కీలకమని నున్న పవర్‌గ్రిడ్ సీనియర్ జనరల్ మేనేజర్ కె.నాగమోహన్ రావు అన్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటీలో సమగ్ర సంస్కృతితో దేశాభివృద్ధి అనే అంశం పై వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత, వృత్తిజీవితంలో సమగ్రత యొక్క ప్రాముఖ్యత, సంస్కృతిని పెంపొందించటానికి ఎదురవు తున్న సవాళ్ళు, పరిష్కారాలు, పరిశ్రమకు చెందిన ప్రముఖుల పాత్రను వివరిస్తూ వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ఎస్.అమరేంద్రకుమార్, పవర్‌గ్రిడ్ డిప్యూటీ మేనేజరు శివనాగేశ్వరరావు, ట్రిపుల్ ఐటీ ఏవో లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫైడ్ నర్సరీల్లో మిరప నారు తీసుకోవాలి


వలసపల్లిలో రైతులకు సూచనలు ఇస్తున్న హెచ్‌వో జ్యోతి ప్రియాంక

ముసునూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): రైతులు తప్పనిసరిగా సర్టిఫైడ్ నర్సరీల్లో మాత్రమే మిరప నారునారు, రసీదు తీసుకో వాలని మండల ఇన్‌చార్జి ఉద్యానవన శాఖ అధికారిణి కె.జ్యోతి ప్రియాంక అన్నారు. నూజివీడు మండలం తుక్కులూరులో ఉన్న ఒక నర్సరీ నుంచి తీసుకువచ్చి సాగు చేసిన నాసిర కపు మిరపనారుతో నష్టపోయామని బాధిత రైతులు, రైతు సంఘం నాయకుల ఫిర్యాదు మేరకు మంగళవారం వలసపల్లిలో మిర్చి పంటలను ఆమె క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 20 ఎకరాలకు సుమారు రూ 2 లక్షల 40 వేలతో పాటు తుక్కులూరులో ఒక నర్సరీలో మిరప నారు తీసుకువచ్చామని, నారు నాటిన రోజు నుంచి మొక్క పెరుగుదల లేదని, ఆకులకు వైరస్‌లా వచ్చి పండిపోయి, మొక్క ఎండిపోతు ందని బాధిత రైతులు హెచ్‌వోకు వివరించారు. ఈ మిరపనారు సాగుచేసేందుకు ఎకరానికి రూ.6 వేల చొప్పున మరో రూ.లక్షా 20 వేలు ఖర్చు అయిందని ఆర్థికంగా నష్టపోయా మని రైతులు మొరపెట్టారు. అయితే మిరప నారుకు సంబంధించిన బిల్లులు నర్సరీ యాజమాని ఇవ్వలేదన్నారు. దీనిపై హెచ్‌వో మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం సర్టిఫైడ్ చేసిన నర్సరీల్లోనే మిర్చినారు కొనుగోలు చేసి, రసీదు పొందాలన్నారు. నర్సరీ యాజమానితో మాట్లాడి బాధిత రైతులకు తగు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని హెచ్‌వో చెప్పారు. అలాగే మిర్చి పంటలకు ఎండి తెగులు, వేరు కుళ్ళ తెగులు, బ్యాక్టీరియా తెలుగు ఆశించకుండా తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు ఆమె అవగాహన కల్పించారు. టీడీపీ గ్రామ అధ్యక్షులు, రైతు ఎం.సురేంద్ర, రైతులు పాల్గొన్నారు.

బీహార్ కూలీ మృతి

ఆగిరిపల్లి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఎస్ ఏపేటలో జామాయిల్ కర్రలను లారీలో లోడ్ చేసేందుకు బీహార్‌కి చెందిన కూలీలు మూడు నెలలుగా పని చేస్తున్నారు. కూలీలలో ఒకరు కురుష్ సహాని సోమవారం భోజనం చేసి లోడ్ చేసిన లారీ కింద పడుకున్నాడు. ఇది తెలియని డ్రైవర్ షేక్ అల్తాఫ్ లారీని ముందుకు నడపగా కురుష్ సహాని మీదగా లారీ వెళ్లడంతో కాళ్లు ఛాతీ నుజ్జునుజ్జయ్యాయి. అక్కడ ఉన్నవారి కేకలతో లారీని ఆపి క్షతగాత్రుని విజయవాడ జీజీహెచ్‌కు తరలిం చగా రాత్రి చనిపోయినట్లు ఆగిరిపల్లి ఎస్సై శుభశేఖర్ తెలిపారు. అమర్‌లాల్ సహాన్ని ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి చేయూత

ముసునూరు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): గోపవరంలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ చేయూతను అందించింది. గ్యాస్ లీకై సిలిండర్ పేలిన సంఘటనలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన కోడె శ్రీనివాసరావు కుటుంబాన్ని మంగళవారం ట్రస్ట్ చైర్మెన్ అట్లూరి వెంకట రవీంద్ర పరామర్శించారు. బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు, వంట సామగ్రి, బట్టలతోపాటు రూ 5 వేల నగదు ఆందజేశారు. ప్రభుత్వం నుంచి అందే సాయంతోపాటు, పక్కా గృహాన్ని మంజూరు చేయించేలా చర్యలు తీసుకుంటామని వెంకట రవీంద్ర హామీ ఇచ్చారు. టీడీపీ నాయకులు పర్వతనేని శ్రీనివాసరావు, మాకినేని నాగార్జున, ఉండవల్లి ధర్మరాజు, వి.బుజ్జిబాబు, గుడిమెల్లి జయరాజు, వి.వంశీ, కంచర్ల రాంబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటపాక పంచాయతీ రికార్డులు తనిఖీ


రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీవో ఫణీంద్ర

కైకలూరు (ముదినేపల్లి), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): కైకలూరు మండలం ఆటపాక గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఎంపీడీవో ఆర్.ఫణీంద్ర మంగళవారం పరిశీలించారు. కార్యాలయ రికార్డులను తనిఖీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యకలాపాలకు సంబంధించిన ప్రతీ అంశం రికార్డుల్లో స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. ఇంటి పన్నులు, వ్యాపార సంస్థల పన్నుల వసూళ్లను సకాలంలో నిర్వహించాలని ఎంపీడీవో తెలిపారు. రికార్డుల నిర్వహణలో ఎటువంటి పొరపాట్లు ఉండకూడదన్నారు. అనంతరం కూటమి నాయకుడు తలారీ జాన్‌తో కలిసి ఆటపాకలోని డంపింగ్‌యార్డ్‌ను పరిశీలించారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ చందన

కలిదిండి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులు, సర్పంచ్‌లు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం జరిగిన మండల పరిషత్ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ పలు గ్రామాల్లో చెరువుల్లో నీరు తాగటానికి అనువుగా లేకపోవడంతో ప్రజలు పలు అవస్థలు పడుతున్నారన్నారు. ఉప్పుటేరు తీర గ్రామాల్లో దూర ప్రాంతాలకు వెళ్లి ప్రైవేట్ వాటర్ ప్లాంట్‌ల్లో వాటర్‌ను కొనుగోలు చేసి తెచ్చుకుంటున్నారన్నారు. కాల్వల్లో పేరుకుపోయిన డెక్క, తూడు తొలగించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. చేపల, రొయ్యల చెరువులకు సకాలంలో అనుమతులు మంజూరు చేసి విద్యుత్ సబ్సిడీ వర్తింపచేయాలన్నారు. పంచాయతీరాజ్, రెవెన్యూ, విద్యాశాఖల్లో రెగ్యులర్ అధికారులు నియమించాలన్నారు. సమావేశంలో జడ్పీటీసీ బొర్రా సత్యవతి, ఎంపీడీవో దినతేజ్, తహసీల్దార్ రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు లోకుముడి విద్యార్థి ఎంపిక


సంజనను అభినందిస్తున్న హెచ్‌ఎం

మండవల్లి అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): ఖోఖో రాష్ట్రస్థాయి పోటీలకు లోకుముడి గరువు హైస్కూల్ విద్యార్థిని ఎంపికైనట్లు హెచ్‌ఎం పులగం వెంకటేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఈ నెల 28న గుడివాడ ఎస్‌పీఎస్ స్కూల జరిగిన ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి ఖోఖో బాలికల అండర్ 14 విభాగంలో లోకుముడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన యండవల్లి సంజన ఎంపిక అయ్యారు. ఈమె నవంబరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు గుంటూరుజిల్లా కారంపూడి వెళ్తారని చెప్పారు. ఆమెను తీర్చిదిద్దిన ఆస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు బి.వేణుబాబును ప్రధాన ఉపాధ్యాయులు అభినందించారు.

పెదలంక డ్రెయిన్ వెంబడి ఆక్రమణలు


రొయ్యల చెరువులను పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

కలిదిండి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలో పెదలంక డ్రెయిన్ వెంబడి ఆక్రమణలను తహసీల్దార్ రామకృష్ణ, అధికారులు మంగళవారం పరిశీలించారు. ఆక్రమణల చెరలో శీర్షికన ఈ నెల 26న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. డ్రెయిన్ మార్జిన్ ఆక్రమించి చేపలు, రొయ్యల చెరువుల సాగు చేస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమిత చెరువుల్లో చేపలు, రొయ్యలను పట్టుబడి చేసి చెరువులను ఖాళీ చేయాలని రైతులకు సూచించారు. సకాలంలో ఖాళీ చేయకపోతే గట్లకు గండ్లు కొడతామన్నారు. పెదలంక డ్రెయిన్ మార్జిన్ ఆక్రమించుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ శ్యామల, వీఆర్వోలు ఆంజనేయులు, రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం


బాధిత కుటుంబసభ్యులకు చెక్కు అందిస్తున్న మంత్రి సారథి

నూజివీడు, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): చెరువులో పడి మృతి చెందిన రాంబాబు, ప్రశాంతి దంపతుల బాధిత కుటుంబ సభ్యులకు సోమవారం రాత్రి విజయ డైరీ సంస్థ ద్వారా రూ.రెండున్నర లక్షల చెక్కును మంత్రి కొలుసు పార్థసారథి అందజేశారు. గేదెలను తోలేందుకు వెళ్లి చెరువులో ప్రమాదవశాత్తు పడి రాంబాబు, ప్రశాంతి మృతిచెందిన విషయం తెలిసిందే. పోతురెడ్డిపల్లి మాజీ సర్పంచ్ అక్కినేని చందు పాల్గొన్నారు.

8 నుంచి ప్రజా పోరు

నూజివీడు టౌన్, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పై సీపీఎం ఆధ్వర్యంలో ప్రజాపోరు కార్యక్రమాన్ని నవంబర్ 8వ తేదీ నుంచి 15 వరకు నిర్వహిస్తున్నట్లు పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రాజు తెలిపారు.. నూజివీడు సీపీఎం మండల కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిత్యావసర సరుకులు నానాటికి పెరుగుతూ సామాన్యులకు మోయలేని భారంగా మారుతోందని, టీడీపీ అధికారంలోకి వచ్చాక ఎటువంటి భారాలు వేయమని చెప్పి ఇప్పుడు విద్యుత్ ట్రోప్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారం మోపటం దారుణమన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కె.శ్రీనివాస్, నూజివీడు మండల సీపీఎం నాయకులు పి.బోసు, సిహెచ్ శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

చేతబడి నెపంతో దండన

కైకలూరు (ముదినేపల్లి), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): చేతబడి నెపంతో ముగ్గురిని కట్టేసి కొట్టి గాయపరిచిన సంఘటన వెలుగులోకి వచ్చింది. కైకలూరు రూరల్ పోలీసుల కథనం ప్రకారం మండలంలోని చటాకాయ గ్రామంలో వ్యక్తిగత తగాదాలతో అదే గ్రామానికి చెందిన సైదు రఘు, రాంబాబు, ధనుంజయపై చేతబడి పాల్పడుతున్నారన్న అభియోగందో దాడి చేశారు. ఈ నెల 26న ఆరుగురు వ్యక్తులు కమ్యూనిటీ హాలువద్ద వారిని కట్టేసి కొట్టారు. అప్పటి నుంచి ప్రతీ రోజూ పెద్దల సమావేశానికి రమ్మని పిలిచి దండిస్తూనే ఉన్నారు. బాధితులు తీవ్రంగా గాయపడడంతో వారి కుటుంబసభ్యులు, గ్రామస్థులు మంగళవారం ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. ఘంటసాల చిన్న సుబ్బరాజు, డేసింగ్ రాజు, కుటుంబరావు, ముంగర గంగాధరరావు, బలే చంద్రం, వెంకటేశ్వర్లు తమను కొట్టి భయపెట్టారని బాధితులు ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కైకలూరు రూరల్ పోలీసులకు చేరింది. దీనిపై కేసు నమోదు చేసి సీఐ రవికుమార్ పర్యవేక్షణలో ఎస్సై రాంబాబు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం విక్రేత అరెస్టు

కలిదిండి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలో మట్టగుంట గ్రామంలో అనధికారికంగా మద్యం విక్రయిస్తున్న కటికితల జాన్‌ను అరెస్టు చేశామని ఎస్‌ఐ వెంకటేశ్వరరావు తెలిపారు. 8 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. బెల్టుషాపులు ఏర్పాటు చేసి అనధికారికంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పిల్లల చదువులపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

కైకలూరు (ముదినేపల్లి), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు పిల్లల చదువులు, క్రమశిక్షణ తదితర అంశాలపై శ్రద్ధ చూపించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.శాంతి జ్యోతి తెలిపారు. కళాశాలలో మంగళవారం నిర్వహించిన తల్లిదండ్రులు, అధ్యాపకులు సంయుక్త సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు హాజరవుతున్న తీరును కూడా ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. విద్యార్థుల ప్రగతి నివేధికలు తల్లిదండ్రులకు అందజేసి పిల్లల చదువులపై శ్రద్ధ చూపాలని కోరారు. సమావేశంలో కళాశాల అధ్యాపకులు కూడా పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన కల్పించాలి

కైకలూరు (ముదినేపల్లి), అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): బాలల హక్కులు, చట్టాలు, తదితర అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఐసీడీఎస్ సీడీపీవో దీప్తి తెలిపారు. ఆటపాక హైస్కూల్లో 8, 9 తరగతుల విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఏలూరు
జిల్లా వార్తలు
7
బుధవారం 30 అక్టోబరు 2024



జాగ్రత్తలు తీసుకోండి

బాణసంచా దుకాణాలు పరిశీలించిన ఎస్పీ

ఏలూరు క్రైం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): బాణసంచా దుకాణాల వద్ద అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ కేపీఎస్.కిశోర్ ఆదేశించారు. ఏలూరు ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలను మంగళవారం ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ప్రతి దుకాణం వద్ద వైఫై సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, వైఫై లింక్ ఏలూరు కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం చేయాలన్నారు. పోలీస్ పర్యవేక్షణతో ఉపద్రవం ఎదురైతే వెంటనే పోలీస్ సహాయం అందించే అవకాశం ఉంటుందన్నారు. బాణసంచా దుకాణాల వద్ద ప్లాస్టిక్ వస్తువులు అనుమతించరాదని, కరెంటు వైర్లతో జాగ్రత్తగా ఉండాలన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు నీరు, ఇసుక, ఫైర్‌సేఫ్టీ సాధనాలు ఉంచాలని సూచించారు. ఆయన వెంట డీఎస్పీ శ్రావణ్‌కుమార్ ఉన్నారు.

1న పింఛన్ల పంపిణీ

ఏలూరుసిటీ, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ నవంబరు 1న ఉదయం 6 గంటల నుంచి పంపిణీ ప్రారంభిస్తామని డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయరాజు మంగళవారం తెలిపారు. ఏదైనా కారణంతో ఆరోజు పింఛన్ తీసుకోని వారి కి నవంబరు 2న పంపిణీ చేస్తామన్నారు. జిల్లాలో 2,63,768 మంది పింఛన్‌దారులకు రూ.112.74 కోట్లు పంపిణీ చేయాలి ఉందన్నారు.



గ్యాస్ ఉచితం

దీపావళికి మొదటి సిలిండర్ పంపిణీ

ఏలూరు సిటీ, అక్టోబరు 29(ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం దీపావళికి ఉచిత గ్యాస్ అందించనుంది. దీపం, ఉజ్వల, సీఎస్‌ఆర్ గ్యాస్ కనెక్షన్లతో పాటు అర్హత ఉన్న ప్రతి తెల్లకార్డుదారుకు ఉచిత గ్యాస్ అందించేవిధంగా మార్గదర్శకాలు విడుదల చేశారు. మంగళవారం బుకింగ్ ప్రారంభం కాగా దీపావళి పండుగ నాడు లబ్ధిదారులకు సిలిండర్ అందనుంది.

తొలిరోజు 5 వేల బుకింగ్స్

ఉచిత గ్యాస్ కోసం మంగళవారం నుంచి బుక్ చేసుకోవాలని ప్రభుత్వం సూచించడంతో మొదటి రోజు జిల్లాలో 5 వేల బుకింగ్స్ నమోదయ్యాయి. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పొందడం ద్వారా ఒక్కొక్క కుటుంబానికి రూ. 2520 ఆదా అవుతుందని అంచనా.

ఉచిత గ్యాస్ పొందడానికి ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ప్రధానంగా ఆధార్‌కార్డు, బియ్యం కార్డు కలిగి ఉండాలి. ఆధార్ నెంబర్‌తో లింక్ చేయబడిన బ్యాంకు ఖాతా, గ్యాస్ కనెక్షను కలిగి ఉండాలి. ఈ వివరా లతో అర్హుల జాబితా సంబంధిత గ్యాస్ ఏజెన్సీల వద్ద సిద్ధంగా ఉంది. గ్యాస్ బుకింగ్ చేసుకుని సిలిండర్ పొందిన తర్వాత యథాప్రకారం ఏజెన్సీకి సొమ్ము చెల్లించాలి. అర్హుల మొబైల్ నెంబరుకు మెసేజ్ వస్తుంది. మెసేజ్ వచ్చిన లబ్దిదారు ఖాతాలో గ్యాస్ సిలిండర్‌కు చెల్లించిన మొత్తం రెండు రోజులలో ప్రభుత్వం జమ చేస్తుంది. మొదటి సారి గ్యాస్ సిలిండర్ కోసం ఈ నెల 29 నుంచి మార్చి 31 వరకు బుకింగ్ చేసుకోవచ్చు.

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మా అక్షరం మీ ఆయుధం అన్న నినాదంతో, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి, సిబ్బందికి, ఎ.బి.ఎన్.చానల్‌కు ప్రజా ప్రతినిధులకు,అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
దీపావళి శుభాకాంక్షలు
వేలేరుపాడు మండల ప్రజలు

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి
రాష్ట్ర మంత్రులకు, పార్లమెంట్ సభ్యులకు, శాసనసభ్యులకు, శాసన మండలి సభ్యులకు
దీపావళి శుభాకాంక్షలు

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పోలవరం నియోజకవర్గ ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, అధికారులకు, ప్రజలకు దీపావళి మరియు క్రిస్ట్‌మస్ శుభాకాంక్షలు
శ్రీ జయ్యవరపు శ్రీరామ్మూర్తి
టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కేతవరం,టి.నరసాపురం (మం)

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అప్పలరాజుగూడెం గ్రామ పంచాయితీ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, మండల అధికారులకు, ప్రజలకు, గ్రామ పంచాయితీ మరియు సచివాలయ సిబ్బందికి
దీపావళి శుభాకాంక్షలు
శ్రీ సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు గారు
శ్రీమతి దారబోయిన లక్ష్మీ గారు MPP టి.నరసాపురం మండలం
జల్లా మూర్తి
సర్పంచ్, అప్పలరాజుగూడెం
గోపు వంశీకృష్ణ
కార్యదర్శి, అప్పలరాజుగూడెం

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షరమే ఆయుధంగా ముందుకు సాగుతున్న ఆంధ్రజ్యోతి దిన పత్రికకు వార్షికోత్సవ మరియు కొయ్యలగూడెం మండల ప్రజలకు, మిత్రులకు దీపావళి శుభాకాంక్షలు
అడపా నాగలక్ష్మి
సర్పంచ్, రామానుజపురం కొయ్యలగూడెం మండలం

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షరమే ఆయుధంగా ముందుకు సాగుతున్న ఆంధ్రజ్యోతి దిన పత్రికకు వార్షికోత్సవ మరియు కొయ్యలగూడెం మండల ప్రజలకు, మిత్రులకు దీపావళి శుభాకాంక్షలు
ముప్పిడి విజయకుమారి
సర్పంచ్, పరింపూడి, కొయ్యలగూడెం మండలం.



శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానము
ద్వారకాతిరుమల (చిన్నతిరుపతి), ఏలూరు జిల్లా,ఆం.ప్ర.-534426
Phone: 08829-271427 (enquiry), 271469 (temple)
E-mail:eo_dwarakatirumala@yahoo.co.in
Website: www.dwarakatirumal.org

శ్రీవారి నిత్య కార్యక్రమాలు	శని,ఆదివారము	ఇతర దినములు
దేవాలయం తెరచుట,తీర్థపు బిందె	ఉ॥గం.03-30	ఉ॥గం.04-00
సుప్రభాతం	ఉ॥గం.04-00	ఉ॥గం.04-30
ప్రాతఃకాలార్చన,బాలభోగము,గోష్ఠి	ఉ॥గం.04-30	ఉ॥గం.05-00
సర్వదర్శనం	ఉ॥గం.05-30	ఉ॥గం.06-00
ఆర్జిత పూజలు	ఉ॥గం.07-00	ఉ॥గం.07-00
నిత్యార్జిత కళ్యాణం	ఉ॥గం.09-30	ఉ॥గం.09-30
మహానివేదన	మ॥గం.12-30	మ॥గం.12-00
దేవాలయ విరామం	మ॥గం.01-30 నుండి గం.3-00	
ప్రభుత్సోత్సవము	మ॥గం.03-00 నుండి గం.3-30	
సర్వదర్శనము	మ॥గం.03-00 నుండి గం.5-30	
సాయంకాలార్చన	సా॥గం.05-30 నుండి గం.7-00	
సర్వదర్శనము	రా॥గం.07-00 నుండి గం.8-30	
సేవాకాలము	రా॥గం.08-30 నుండి గం.8-40	
ఏకాంతసేవ (పవళింపుసేవ)	రా॥గం.09-30లకు	

శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్టు :
ద్వారకాద్రిపై వకుళమాత అన్నప్రసాద భవనములో ప్రతిరోజు ఉదయం,రాత్రి భక్తులకు అన్నప్రసాద వితరణ జరుపబడుచున్నది. ఈ ట్రస్టు ద్వారా భక్తుల నుండి విరాళము స్వీకరించబడుచున్నది.
శాశ్వత అన్నప్రసాద పథకము :
1.మహా అన్నప్రసాద దాత రూ.3,65,000/-లు ఆపైన
2.మహారాజ పోషకులు రూ.1,00,000/-లు ఆపైన
3.రాజ పోషకులు రూ.50,000/-లు ఆపైన
4.పోషకులు రూ.10,000/-లు నుండి 50,000/-లోపు
5.దాతలు రూ.2,116/-లు నుండి 10,000/-లోపు
విరాళములకు సెక్షన్ 80జి క్రింద విరాళములకు ఇన్‌కమ్‌టాక్స్ మినహాయింపు కలదు.

శ్రీ వెంకటేశ్వరస్వామి వారి శాశ్వత గోసంరక్షణ పథకం:
గోవు శరీరము సకల దేవతలకు నివాస స్థానమని మన శాస్త్రములన్నియు ఉద్ఘోషించుచున్నవి. గోమహిమ మహోన్నతమైనది గోవు యొక్కదర్శనము, సర్వదర్శనము, అర్చనము వలన సమస్త దేవతలను పూజించిన ఫలం దక్కుతుంది. శ్రీస్వామి వారికి సమర్పించినగోవులను దైవప్రసాదంగా భావించి, పశుపోషణ పట్ల అనుభవం గల రైతులకు గోశాలలోని గోవులను సంబంధిత నియమావళికి లోబడి దత్తత ఇవ్వడం జరుగుతున్నది. దేవాలయ ప్రాంగణంలో సప్తమాతృకల రూపంగా సప్తగోకులం ప్రారంభించబడింది. అందు గోపూజలు నిర్వహించుటకు గోవులకు, నవధాన్యాలు, బెల్లం వగైరాలు పెట్టుటకు ఆ సదుపాయం కల్పించబడినది.భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొనగలరు. (విరాళములకు సెక్షన్ 80(జి) క్రింద ఇన్కమ్ టాక్స్ మినహాయింపుకలదు.

ప్రధాన ఆలయ సేవలు :

సేవ	రుసుము	సేవ	రుసుము
నిత్యార్జిత కళ్యాణము	రూ.2000/-	వేద ఆశీర్వచనము	రూ.1,116/-
కుంకుమ పూజ	రూ.300/-	ఆర్జిత బ్రహ్మోత్సవము	రూ.516/-
గోపూజ పూజ	రూ.116/-	గరుడోత్సవము,శేషవాహనోత్సవము	రూ.1,000/-
సుప్రభాత సేవ	రూ.200/-	స్వర్ణ తులసి దళార్చన (బుధవారం మాత్రమే)	రూ.2,116/-
అష్టోత్తరం పూజ	రూ.500/-	పునర్వసు నక్షత్ర శ్రీరామ ఉత్సవము	రూ.1,116/-
అతి శీఘ్రదర్శనము	రూ.200/-	సర్వకైంకర్య సేవ	రూ.3,116/-
శీఘ్రదర్శనము	రూ.100/-	పూల అలంకరణ సేవ	రూ.5,116/-
స్నపన (శుక్రవారం మాత్రమే)	రూ.301/-		

అధ్యక్షులు మరియు వ్యవస్థాపక ధర్మకర్త
కార్యనిర్వహణాధికారి



ఏలూరు జిల్లా మరియు నూజివీడు నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు
అభివృద్ధి, సంక్షేమం సమపాళ్ళలో రాష్ట్రాన్ని ముందడుగు వేయిస్తూ..
అవ్వ తాతలకు ఇచ్చిన మాట ప్రకారం నెలకు 4000 రూ॥లు పింఛను
ఇవ్వడమే కాక ప్రజాశ్రేయస్సుకు ల్యాండ్‌టైట్లింగ్ యాక్ట్ రద్దుతో పాటు
మెగా డిఎస్సీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం నూజివీడు నియోజకవర్గంలో
స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర గృహనిర్మాణ శాఖామంత్రి
శ్రీ కొలుసు పార్థసారధి గారి నేతృత్వంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోంది.
అధికారంలోకి వచ్చిన 4 నెలల్లో నూజివీడు అభివృద్ధి ఇలా..
1) NREGSలో భాగంగా 16.58 కోట్లతో గ్రామాలలో రహదారులు, డ్రైనేజీల అభివృద్ధి
2) ఆగిరిపల్లి లక్ష్మీనరసింహాస్వామి ఆలయానికి 2 కోట్లతో ఘాట్ రోడ్ ప్రారంభం
3) నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్‌లో భాగంగా 161 మంది రైతులకు గోకులాలు మంజూరు
4) నూజివీడు కేంద్రంగా మామిడి మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటూ..
నూజివీడు పట్టణమును అభివృద్ధి పథంలో నడిపిస్తానని.. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుని వారి సమస్యలు తీరుస్తానని... వాగ్దానం చేస్తూ...
ఆంధ్రజ్యోతి పత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రత్యేక డీఎస్సీకి నోటిఫికేషన్ ఇవ్వాలి

జీలుగుమిల్లి, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి) : షెడ్యూల్ ప్రాంతంలో ప్రత్యేక డీఎస్సీకి నోటిఫికేషన్ ఇవ్వాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే చిర్రి బాలరాజును కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు కె.మధు, జిల్లా కమిటీ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ మంగళవారం ఎమ్మెల్యేను కలిసేందుకు బర్రింకలపాడులోని పార్టీ ఆఫీసుకు వెళ్లారు. ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఫోన్‌లో ఎమ్మెల్యేతో మాట్లాడారు. సమస్యను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్.బసవరాజు, పి. కొవ్వాడయ్య, ఎన్.శంకరావు, ఎన్.ముత్యాలు , బి.బుచ్చిరాజు, జి.సత్యదుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

విద్యుత్ మీటర్ల తొలగింపు దారుణం


ఆందోళన చేస్తున్న దళితులు

బుట్టాయగూడెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : బిల్లు బకాయిల పేరుతో తొలగించిన మీటర్లను వెంటనే బిగించి విద్యుత్‌ను పునరుద్ధరించాలని మంగళవారం రెడ్డిగణపవరంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో దళితులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ నాయకుడు ఎ.ఫ్రాన్సిస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం జీవో నెంబరు 91 జారీ చేసి ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యుత్ బకాయిలు ఉన్నాయంటూ మీటర్లను తొలగించి విద్యుత్‌ను నిలుపుదల చేయడం అన్యాయమన్నారు. పేదల ఇళ్లకు రూ.14 వేల నుంచి రూ.16 వేల వరకు బిల్లులు వచ్చాయని, ఉచిత విద్యుత్ వాడుకున్న పేదలకు అంత బిల్లు బకాయి ఎలా వచ్చిందో అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి దళితులకు న్యాయం చేయాలన్నారు. స్పందించకుంటే దళితులు, ప్రజాసంఘాలతో కలిసి సబ్‌స్టేషన్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. కె.గంగరాజు, సత్యనారాయణ, దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లు ప్రారంభం

చింతలపూడి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని, ఈ ప్రాంతంలో పత్తి పండించే రైతులు నేరుగా గుంటూరు జిల్లా కర్నూతలోని శివపార్వతి జిన్నింగ్ మిల్లుకు తరలించాలని చింతలపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎస్కే మెహరజ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25కి ప్రభుత్వం ఆదేశాలతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మద్దతు ధర ప్రకటించిందని, క్వింటాలు పత్తి మీడియం రకం రూ.7 వేల 471, లాంగ్ రకం రూ.7 వేల 521ల చొప్పున కొనుగోలు చేస్తారని, తేమ ఎనిమిది శాతం మాత్రమే ఉండాలని, ఎక్కువ ఉంటే ఒక్కో శాతానికి రూ.75.21లు ధర తగ్గిపోతుందని, తేమ శాతం 12 దాటి ఉంటే పత్తిని కొనుగోలు చేయరని రైతులు గ్రహించాలన్నారు. రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పుస్తకంతో రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకుని టోకెన్ పొందిన తరువాతే పత్తి పంటను తీసుకువెళ్లాలన్నారు. కర్నూత మిల్లు వద్ద ఈ ప్రాంత రైతులకు సహకరించేందుకు ఈ ప్రాంత ఇన్‌చార్జి కె.రవిప్రసాద్, సిబ్బంది అందుబాటులో ఉంటారని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

వర్కింగ్ కమిటీ నియామకం

లింగపాలెం, అక్టోబరు29,(ఆంధ్రజ్యోతి): ద్వారకాతిరుమలలో నిర్మించే నాయీ బ్రహ్మణ కళ్యాణ మండపం నిర్మాణ పనులకు నూతన వర్కింగ్ కమిటీని నియమించినట్లు జిల్లా నాయీ బ్రహ్మణ సాధికార కమిటీ అధ్యక్షుడు కె.నాగరాజు అన్నారు. రంగాపురంలో ఏలూరు జిల్లా నాయీ బ్రహ్మణ సమావేశం మంగళవారం జరిగింది. ఈ కమిటీకి టి.శ్రీను, కేవీవీ సత్యనారాయణను అధ్యక్ష, కార్యదర్శులుగా నియమించినట్లు తెలిపారు. రాష్ట్ర సాధికార కమిటీ అధ్యక్షుడు ఎల్.రత్నాకర్, సీహెచ్ నందీశ్వరరావు, నాయీ బ్రహ్మణ పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సమావేశం

కొయ్యలగూడెం, అక్టోబరు 29: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ గంజిమాల రామారావు అధ్యక్షతన బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుందని ఎంపీడీవో కిరణ్ తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు హాజరు కావాలన్నారు.

పేకాట స్థావరంపై దాడి

జంగారెడ్డిగూడెం, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రాముడు చెరువులో పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకుని రూ.22 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై ఎస్కే జబీర్ తెలిపారు.

యువతి అదృశ్యం.. కేసు నమోదు

పోలవరం అక్టోబరు 29 ఆంధ్రజ్యోతి : తరచూ ఫోన్‌లో చాటింగ్ చేస్తుందని మందలించినందుకు తన కుమార్తె ఇంటి నుంచి వెళ్ళిపోయిందని మంగళవారం ఓ తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలివి.. పోలవరం పంచాయతీ కృష్ణారావుపేట గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి యేసు ఈనెల 27 వ తేదీన తన కూతురు సెల్ ఫోన్‌లో తరచూ మాట్లాడడం, చాటింగ్ చేస్తుందని మందలించడంతో ఫ్రెండ్ ఇంటికి వెళ్ళి వస్తానని చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఈ మేరకు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

బాణసంచా దుకాణాలు తనిఖీ

చింతలపూడి, అక్టోబరు 29 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలను మంగళవారం తనిఖీ చేసి దుకాణదారులకు ముందు జాగ్రత్తలపై హెచ్చరికలు చేశామని సీఐ రవీంద్ర తెలిపారు. దుకాణాల వద్ద నీటి డ్రమ్ములు, ఇసుక బకెట్లు, తదితర వాటిని ఏర్పాటు చేసుకోవాలని సూచించా మన్నారు. ఆయనతోపాటు ఎస్ఐ కుటుంబరావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — అధికారులకు, STU ఉపాధ్యాయులకు సంఘసభ్యులకు దీపావళి శుభాకాంక్షలు — ముప్పిడి శామ్యూల్, ఏలూరు జిల్లా అధ్యక్షులు, STU ఉపాధ్యాయ సంఘం, చింతలపూడి

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — మండల ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు — విస్సంపల్లి సుందర్రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, చింతలపూడి

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — అక్షరమే ఆయుధంగా ముందుకు సాగుతున్న ఆంధ్రజ్యోతి దిన పత్రికకు వార్షికోత్సవ మరియు లింగపాలెం మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు — డా॥ యానీప్రీతి, డా॥ ప్రియాంక మరియు సిబ్బంది

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలన దిగ్విజయంగా పూర్తయిన శుభసందర్భంగా మా ఎమ్మెల్యే మా నాయకుడు చిర్రి బాలరాజు గారికి శుభాకాంక్షలు.. ఆంధ్రజ్యోతి పాఠకులకు కూటమి నాయకులకు, కార్యకర్తలకు దీపావళి శుభాకాంక్షలు — మండల జనసేన అధ్యక్షులు

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — మైగాపుల విజయదుర్గ, సర్పంచ్, కొత్తపట్టిసీమ, పోలవరం మండలం

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — కె.రాంబాబు, మండల వ్యవసాయాధికారి, పోలవరం మండలం

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — కె.రాజు, జి.వెంకటేశ్వరరావు, పోలవరం

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — గంగు అనీల్ కుమార్, పోలవరం

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — ఇ.శ్రీనివాస్, పోలవరం

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — దీపావళి శుభాకాంక్షలు — చెరుకూరి శ్రీనివాస్, పోలవరం మండల ప్రజాపరిషత్ కార్యాలయం, పోలవరం

ఆంధ్రజ్యోతి దిన పత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు — బంగారెడ్డిగూడెం ప్రజలకు,కూటమి నాయకులు, కార్యకర్తలకు దీపావళి శుభాకాంక్షలు. — నంబూరి రామచంద్రరాజు, తూటిగుంట రాము, అన్నపూర్ణ వీర రాఘవ రావు, కరణం రాంబాబు, మానికల వెంకటేశ్వరరావు, శీలం ప్రసాద్, గుళ్ళపూడి రమేష్, కాసాని ప్రసాద్, పోకనాటి కాశీ దుర్గారావు, మేడిద బాలబ్రహ్మం

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — అక్షరమే ఆయుధంగా ముందుకు సాగుతున్న ఆంధ్రజ్యోతి దిన పత్రికకు వార్షికోత్సవ మరియు లింగపాలెం మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు — డా॥ సంధ్యారాణి, మెడికల్ ఆఫీసర్,లింగపాలెం, లింగపాలెం మండలం మరియు సిబ్బంది

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — దీపావళి శుభాకాంక్షలు — నత్తా నాగేంద్ర - నత్తా దివ్య దీప్తి

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — దీపావళి శుభాకాంక్షలు — కూరపాటి వెంకటేశ్వరరావు, సర్పంచ్, నరసన్నపాలెం, లింగపాలెం మండలం

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — అక్షరమే ఆయుధంగా ముందుకు సాగుతున్న ఆంధ్రజ్యోతి దిన పత్రికకు వార్షికోత్సవ మరియు లింగపాలెం మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు — కె.వెంకన్న, సబ్ ఇన్స్పెక్టర్, ధర్మాజీగూడెం, లింగపాలెం మండలం మరియు సిబ్బంది

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — దీపావళి శుభాకాంక్షలు — మోరంపూడి వీర ప్రసాద్, మండల తెలుగు రైతు ఉపాధ్యక్షుడు, ధర్మాజీగూడెం, లింగపాలెం మండలం

దీపావళి శుభాకాంక్షలు — బొంతు శ్రీను, బొంతు రాంబాబు, సర్పంచ్, మల్లేశ్వరం, లింగపాలెం (మం)

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు మరియు జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గార్కి మరియు జనసైనికులకు దీపావళి శుభాకాంక్షలు — చీదరాల మధుబాబు, మండల జనసేన అధ్యక్షులు, చింతలపూడి; చీదరాల మల్లిఖార్జున్ రావు, జనసేన నాయకులు, చింతలపూడి

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — తెలుగుదేశం పార్టీ నాయులకు, కార్యకర్తలకు, అభిమానులకు, వినియోగదారులకు, శ్రేయోభిలాషులకు, మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు — నలమాటి శ్రీనివాసరావు, గాయత్రి గ్యాస్ ఏజెన్సీ, చింతలపూడి

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — రాఘవాపురం గ్రామ ప్రజలకు, శ్రేయోభిలాషులకు, దీపావళి శుభాకాంక్షలు — ఆదర్శ విద్యా నికేతన్ హైస్కూల్, కరస్పాండెంట్ : బొంతు లక్ష్మి, రాఘవాపురం

శ్రద్ధాంజలి — కుమారులు : శ్రీనివాస్, కాళిదాస్; సోదరులు : సుధాకర్, రమేష్ మరియు కుటుంబసభ్యులు

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — మండల తెలుగుదేశం పార్టీ

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు — గుండపనేని అరుణ్ కుమార్, బండారు అనిల్ కుమార్

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — మధుర వెంకటరమణ, కుక్కునూరు మండల టీడీపీ ఉపాధ్యక్షులు; కంటిపల్లి సారమ్మ, సర్పంచ్, దాచారం పంచాయితీ; కంటి వీరభద్రరావు, ఉపసర్పంచ్, దాచారం పంచాయితీ; కంటి ప్రసాద్; కోమట్ల కోటేశ్వరరావు, వార్డు సభ్యులు, దాచారం; అమరవరపు కోటేశ్వరరావు, వార్డు సభ్యులు, దాచారం; కంటిపల్లి రామకృష్ణ

ఆంధ్రజ్యోతి దిన పత్రికకు వార్షికోత్సవ శుభాకాంక్షలు — చింతలపూడి నియోజకవర్గ ప్రజలకు, జనసేన నాయకులకు, కార్యకర్తలకు, వీర మహిళలకు దీపావళి శుభాకాంక్షలు — జనసేన — మేకా ఈశ్వరయ్య

ఆంధ్రజ్యోతికి 22వ వార్షికోత్సవ శుభాకాంక్షలు — మా కస్టమర్లకు దీపావళి శుభాకాంక్షలు — ఎవరూ ఎప్పుడూ ఇవ్వని అన్ లిమిటెడ్ ఫుడ్ ఆఫర్లతో — UN-LIMITED MULTI CUISINE RESTAURANT — అన్ లిమిటెడ్ ఫుడ్ ఫ్రాంచైజీ — Mobile - 90009 17900 — పి.సాయి నిఖిల్

సూర్యతేజ హాస్పిటల్స్ — మల్టీ స్పెషాలిటీ & ఎమర్జెన్సీ కేర్ — ఉన్నతమైన వైద్యం-అందరికీ ఉచితం — జనరల్ మెడిసిన్, క్రిటికల్ కేర్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, పాలిట్రామా, డెర్మటాలజీ — 24/7 Emergency — మీ ఆరోగ్య సమస్య ఏదైనా — జంగారెడ్డిగూడెం — 08821-226655 — 98660 41666, 98660 42666